జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,03,132

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారిరువురిని స్మరించుకుంటూ, వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖల మంత్రివర్యులు నారా లోకేష్

# జగన్ సాబ్.. జర దేఖో

- తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చిన పవన్ కూతురు
- కుమార్తె తరపున తానే సంతకం చేసిన పవన్
- తన కుమార్తెలు బాప్టిజం తీసుకున్నారని గతంలోనే ధైర్యంగా చెప్పిన పవన్
- తిరుమలలో కూతుర్లతో సాంప్రదాయం పాటించి మెప్పించిన పవన్ కల్యాణ్
- ఎన్నోసార్లు తిరుమలకు వెళ్లినా ఇప్పటిదాకా డిక్లరేషన్ ఇవ్వని జగన్
- తాను హిందువా? క్రైస్తవుడా అన్న దానిపై స్పష్టత ఇవ్వలేని జగన్
- పైగా ఇదేం దేశం? ఇదేం సెక్యులరిజం అంటూ ఎదురుదాడి
- పవన్‌ను చూసి నేర్చుకోమంటూ జగన్‌పై నెటిజన్ల జంగ్
- సెక్యులరిజం అంటే ఇదీ అంటూ పవన్ బిడ్డ ఫొటోలు పెట్టి మరీ ర్యాగింగ్





(మార్తి సుబ్రహ్మణ్యం)

ఇదేం దేశం? ఇదేం సెక్యులరిజం?.. అంటూ తనను తిరుమల డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని కోరిన వారిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన ఎదురుదాడి ఇది.

కానీ పరాయి దేశానికి చెందిన ఓ మైనర్ బిడ్డ.. క్రైస్తవమతం తీసుకున్న ఆ ఆడపిల్ల.. తనకు టీటీడీ అధికారులు ఇచ్చిన డిక్లరేషన్ ఫారంపై, భక్తిశ్రద్ధలతో సంతకం పెట్టింది. తనకు హిందూమతం, వెంకన్నపై సంపూర్ణ భక్తివిశ్వాసాలున్నాయని నిండుమనుసుతో సంతకం పెట్టింది. తన తండ్రితో కలసి స్వామివారిని దర్శించుకుంది. ఇది జరిగింది ఎక్కడో కాదు.. జగన్ ప్రశ్నించిన 'ఇదేం దేశం' అన్న ఈ దేశంలోనే! ఆ కొండపైనే!! ఇదే అసలైన సెక్యులరిజం!!! ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ, డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆ మైనారిటీ తీరని ఆడబిడ్డ ఎవరో కాదు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూతురు కొణిదెల పలీనా అంజలి.

శ్రీవారి లడ్డులో జరిగిన అపచారానికి చింతిస్తూ, పవన్‌కల్యాణ్ తిరుమలలో చేసిన కాలినడక ప్రాయశ్చిత్త దీక్ష విరమణలో.. వైసీపీ అధినేత జగన్ తలదించుకునే ఓ ఘటన చోటుచేసుకుంది. కాలినడకన తిరుమల చేరుకున్న పవన్ కల్యాణ్.. తన ఇద్దరు కుమార్తెలతో కలసి మహాద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. అందులో పెద్ద ప్రత్యేకత లేకపోవచ్చు.

కానీ పవన్ తన చిన్న కుమార్తె కొణిదెల పలీనా అంజలిని మీడియా ముందుకు తెచ్చారు. ఆమె తిరుమల స్వామి వారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చింది. పవన్ స్వయంగా డిక్లరేషన్ ఫారంపై, తన బిడ్డతో సంతకం చేయించడం విశేషం. అయితే పలీనా మైనర్ అయినందున, ఆమె తరపున పవన్, తండ్రిగా సంతకం చేయడమే విశేషం. తొలుత డిక్లరేషన్ బుక్ తీసుకువచ్చిన టీటీడీ అధికారులను పవన్ స్వాగతించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే పవన్ కుటుంబం స్వామివారిని దర్శించుకుంది. తన కుమార్తెలు బాప్టిజం తీసుకున్నారని పవన్ గతంలోనే ప్రకటించారు. దానితో తిరుమలకు ఆయనతో వెళ్లిన కుమార్తెలు, డిక్లరేషన్‌పై సంతకం చేస్తారా? చేయరా? అన్న ఉత్కంఠకు తెరలేచింది. అయితే వాటిని పటాపంచలు చేస్తూ.. పవన్ కుమార్తె డిక్లరేషన్‌పై సంతకం చేసి, తాను నిజమైన సెక్యులరిస్టునని చాటుకుంది.

తాను క్రైస్తవురాలినయినా, హిందూమత విశ్వాసాలు, వెంకటేశ్వర స్వామిపై భక్తి ఉందని ప్రపంచానికి చాటింది. కానీ జగన్ వైఖరి అందుకు పూర్తి భిన్నం. అందుకే ఇప్పుడు జగన్ వ్యవహారం మళ్లీ తెఎరపైకి వచ్చేందుకు కారణమయింది.

ఎంకిపెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. ఈ వ్యవహారం జగన్‌కు, అటు నైతికంగా ఇటు రాజకీయంగా ఇరకాటంగా పరిణమించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇవ్వకుండా..ఆ సాంప్రదాయాలు గుర్తుచేసిన వారిపె..ట్క ఇదేం దేశం? ఇదేం సెక్యులరిజం అంటూ ఎదురుదాడి చేసిన జగన్ వైఖరి.. తాజా పవన్ బిడ్డల డిక్లరేషన్ వ్యవహారం, నైతికంగా–రాజకీయంగా ఇరుకునపెట్టినట్టయింది. ముఖ్యమంత్రిగా పనిచేసి, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు కూడా అయిన జగన్‌కు, పవన్ బిడ్డలు పాఠాలు నేర్పారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. జగన్ అంత వయసు లేకపోయినా, జీరో రాజకీయ అవగాహన ఉన్న పవన్ బిడ్డ ఇంకా మైనర్ అయినప్పటికీ.. హిందూ ధర్మాన్ని గౌరవిస్తూ డిక్లరేషన్ ఇవ్వడం, జగన్‌కు సిగ్గుచేటు

మిగతా.. 2లో



దుండిగల్‌లోని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో దత్త మంటపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఇది తెలంగాణకు శుభ సూచకం

హైదరాబాద్,మహానాడు: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారికి కృతజ్ఞతలు. ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని స్వామీజీ ఆశీర్వదించడం సంతోషం. సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే చోట అభివృద్ధి జరుగుతుంది.కష్టాలతో వచ్చిన ప్రజలకు ఈ మంటపం ప్రశాంతతను

మిగతా.. 2లో

## 2029 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్!

- గత ప్రభుత్వం ప్రజల నెత్తిన మోపిన చెత్తపన్ను రద్దు
- పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, శుభకార్యం రోజున చెట్టు నాటండి
- మన ఆరోగ్యాన్ని కాపాడే స్వచ్ఛ సేవకులను గౌరవించాలి
- 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు నిర్మిస్తాం..
- గత పాలకుల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం
- గాంధీ సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శం...
- ఆయన ఆశయాలకు అనుగుణంగా అంతా పనిచేద్దాం
- జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పేరుతో మచిలీపట్నంలో మెడికల్ కాలేజీ
- 'స్వచ్ఛతా హీ సేవా'లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన సీఎం



మచిలీపట్నం, మహానాడు: 'ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులుగా మారి 2029 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు సంకల్పం తీసుకోవాలి. ఒక ఆశయంగా పెట్టుకుని అందరూ ముందుకు రావాలి. పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ సేవకులు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి.. తక్కువ చేసి ఎవరూ మాట్లాడకూడదు.

మిగతా.. 2లో

## పీవీ సునీల్ కుమార్ క్రిస్టియన్

10లో

- ఎన్ని ట్రిక్కులు వేసిన... ఆధారాలతో అడ్డంగా దొరికారు
- తప్పుడు వాంగ్మూలం ఇవ్వాల్సిందే నన్న శీర్షికతో సాక్షి దినపత్రికలో పచ్చి అబద్ధపు కథనం
- గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకుంటున్న సాక్షి దినపత్రిక యాజమాన్యం
- లాకప్‌లో నన్ను చిత్రహింసలకు గురి చేసిన కేసులో A3 నిందితుడిగా సాక్షి దినపత్రిక యజమాని
- లాకప్‌లో నన్ను చితకొట్టే క్రతువు పూర్తి చేసిన పీవీ సునీల్ కుమార్... ప్యాలెస్ లో ఉన్న రుత్వికుడికి వీక్షించే అవకాశం కల్పించాడు
- గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ ప్రభావతిపై ఒత్తిడి చేసి నివేదిక తారుమారు చేసిన పీవీ సునీల్ కుమార్
- ఈ కేసులో ఏ పోలీసు స్టేట్మెంట్ ఇవ్వలేదని పీవీ సునీల్ కుమార్ ఎలా చెబుతాడు?... ఇవ్వలేదని అతనికెలా తెలుసు?
- విజయ్ పాల్ ను పీవీ సునీల్ కుమార్ దాచి పెట్టాడని అందరూ అంటున్నారు
- కస్టోడియల్ టార్చర్ కేసులో A1 నిందితుడు ఇంత బరితెగించి మాట్లాడుతున్నా ప్రభుత్వం చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటోంది?
- తక్షణమే పివి సునీల్ కుమార్ ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి
- ప్రభావతిని 164 స్టేట్మెంట్ అడుగుతున్నారంటే... గతంలో 161 స్టేట్మెంట్ ఇచ్చే ఉంటుంది
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు





## హీరోయిన్లపై కేటీఆర్ ట్రాప్

- వారికి డ్రగ్స్ అలవాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేసేవాళ్లు
- అది వాళ్లకు వినిపించి లోబరచుకునేవాళ్లు
- సమంత-చైతన్య విడాకులకు కేటీఆరే కారణం
- కన్వెన్షన్ హాల్ కూల్చకుండా ఉండాలంటే సమంత నాదగ్గర రావాలని కేటీఆర్ కండిషన్ పెట్టాడు
- నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంత ను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు
- అది భరించలేక సమంత విడాకులు తీసుకుంది
- రకుల్ హడావిడి పెళ్లికీ కేటీఆరే కారణం
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు

2లో..





03 పేదలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన బాబు



03 బందరు పోర్టును 2025 నాటికి పూర్తి చేస్తాం..



06 స్వచ్ఛత మనందరి బాధ్యత



04 నాగార్జున, సమంతను ఎన్నిసార్లు రోడ్డుకు ఈడుస్తారు?



07 జోగి రమేష్ బంధువులమంటూ జేసీబీ స్వాధీనం


## సీఎం కంటే.. సెక్రటరీనే 'పవర్'పుల్లట

- బాబు.. లోకేష్ కంటే సీఎంఓ సెక్రటరీ ప్రద్యుమ్న సుప్రీం
- మూడునెలలు దాటినా బాబు, లోకేష్ పీఆర్వోలకు దక్కని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు
- వారు ఇంకా ప్రైవేటు జీతగాళ్లగానే చెలామణి
- అసలు ఇప్పటిదాకా సీపీఆర్ఓనే నియమించని వైనం
- బాబు సెక్రటరీ ప్రద్యుమ్న పీఆర్వోలకు మాత్రం రెండు సీఎం మీడియా కో ఆర్డినేటర్ పోస్టులు
- నెలకు 90 వేల జీతంతో జీఓ జారీ
- లేని నిబంధనలు సృష్టించి ఇద్దరికి సీఎం మీడియా కోఆర్డినేటర్ పోస్టులు
- క్యాబినెట్ అనుమతి లేకపోయినా బేఖాతర్
- సీఎంఓ ఎస్టాబ్లిష్‌మెంట్‌లోనూ లేని పోస్టులపై ప్రద్యుమ్న అత్యుత్సాహం
- పాత జీఓలు చూపి కొత్త జీఓలు
- బాబు, లోకేష్‌ను ప్రద్యుమ్న అవమానిస్తున్నారా?
- ఐఏఎస్‌లు తలచుకుంటే ఏమైనా చేస్తారా?
- ప్రద్యుమ్న తీరుపై పార్టీ సీనియర్ల అసహనం
- గతంలోనూ ప్రద్యుమ్న తీరుపై విమర్శలు
- వైసీపీ లీగల్ సెల్‌లో పనిచేసిన ఆయన భార్య ఫొటోలు వైరల్
- వైసీపీ నేతలకు టీటీడీ లెటర్లపై సోషల్‌మీడియాలో విమర్శల వెల్లువ
- అయినా తీరు మారని ప్రద్యుమ్నపై అసంతృప్తి

(అన్వేష్)

కూటమి అధికారంలోకి వచ్చి మూడునెలలు దాటింది. అయినా ఇప్పటిదాకా సీఎం సీపీఆర్ఓగా ఎవరినీ నియమించ లేదు. సీఎం చంద్రబాబునాయుడు విపక్షనేతగా.. గతంలో ఆయన దగ్గర పనిచేసిన ఇద్దరు పీఆర్వోలే, ఇంకా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు లేకుండా పనిచేస్తున్నారు. మరోవైపు మంత్రి లోకేష్ దగ్గర సుదీర్ఘకాలం నుంచీ, ప్రైవేట్ పీఆర్వోగా పనిచేస్తున్న వ్యక్తే.. ఇప్పటికీ ఎలాంటి అపాయింట్‌మెంట్ ఆర్డర్ లేకుండా పనిచేస్తున్నారు. అంటే వారు ఆర్డర్లు లేకుండానే, ప్రైవేటుగానే పనిచేస్తున్నారన్న మాట!



కానీ.. సీఎంఓలో సీఎం సెక్రటరీగా పనిచేస్తున్న ప్రద్యుమ్న అనే ఐఏఎస్ అధికారి.. తన దగ్గర పనిచేసే ఇద్దరు ప్రైవేటు పీఆర్వోలకు మాత్రం, అధికారికంగా 'సీఎం మీడియా కో ఆర్డినేటర్' పోస్టు సృష్టించి, నెలకు 90 వేల జీతం ఇస్తూ జీఓ జారీ చేశారు. మరి ఇక్కడ సీఎం గొప్పా? ఆయన దగ్గర పనిచేసే సెక్రటరీ గొప్పా?.. మంత్రి గొప్పా? ఒక ఐఏఎస్ అధికారి గొప్పనా? అన్నది ప్రశ్న.

అంటే సీఎం–మంత్రులు చేయలేని పనిని.. ఒక ఐఏఎస్ అధికారి అవలీలలగా చేయగా లేనిది, సీఎం–మంత్రి ఎందుకు

మిగతా.. 2లో



## కొండా సురేఖ మాపై ఏడుస్తున్నారు

- నాకు కుటుంబం, భార్య, పిల్లలు లేరా?
- సోషల్ మీడియాలో కేసీఆర్‌ను తిట్టిపోయలేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుదాడి

హైదరాబాద్, మహానాడు: "మాకు సంబంధం లేని వ్యవహారంలో కొండా సురేఖ మాపై ఏడుస్తున్నారు. నేను హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేస్తున్నానని కొండా సురేఖ అనలేదా? నాకు కుటుంబం, భార్య, పిల్లలు లేరా? మొదట కొండా సురేఖ, సీతక్కలు సీఎం రేవంత్ నోరును ఫినాయిల్‌తో కడగాలి.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||



## ఇది తెలంగాణకు శుభ సూచకం

మొదటి పేజీ తరువాయి..

ప్రసాదిస్తుందని నమ్ముతున్న. మైసూర్‌లో జరగాల్సిన దసరా నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలను స్వామీజీ ఇక్కడ నిర్వహించడం సంతోషం. ఇది తెలంగాణకు శుభ సూచకం. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు.



## కొండా సురేఖ మాపై ఏడుస్తున్నారు

మొదటి పేజీ తరువాయి..

కొండా సురేఖపై సోషల్ మీడియా పోస్టింగ్‌లతో మాకు సంబంధం లేదు. కొండా సురేఖ ఏడిస్తే మాకేమి సంబంధం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో కేసీఆర్‌ను తిట్టిపోయలేదా? అని ప్రశ్నించారు. చేతకాకనే కాంగ్రెస్ తమపై దాడులు చేయిస్తోందని, తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేకనే దాడులు చేయిస్తోందన్నారు.

## హీరోయిన్లపై కేటీఆర్ ట్రాప్

హైదరాబాద్, మహానాడు:

**సినిమా-రాజకీయరంగాలు ఉలిక్కిపడేలా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ భావి నేత కేటీఆర్‌తో, సినిమా హీరోయిన్లకు ఉన్న లింకు లతోపాటు.. వారిని డ్రగ్స్‌కు అలవాటుచేసి, ఏవిధంగా లోబరచుకునేవారో కొండా సురేఖ వెల్లడించిన వైనం పెను వివాదం సృష్టిస్తోంది. ముఖ్యంగా హీరో అక్కినేని నాగార్జున-కొడుకు చైతన్య తన ఎన్ కన్వెన్షన్‌ను కాపాడుకునేందుకు, కేటీఆర్ వద్దకు వెళ్లాలని ఒత్తిడి చేశారన్న రహస్యాన్ని వెల్లడించిన సురేఖ ఆరోపణ, సినిమా పరిశ్రమలో అలజడి సృష్టిస్తోంది. రకుల్ ప్రీత్‌సింగ్ త్వరగా పెళ్లి చేసుకోవడానికి కారణం కూడా కేటీఆరేనంటూ సురేఖ చేసిన ఆరోపణలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.**

"హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం కేటీఆర్ కు అలవాటే. కేటీఆర్ డ్రగ్స్‌కు అలవాటు పడ్డారు. హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటు చేసింది కూడా ఆయనే. వారికి డ్రగ్స్ అలవాటు చేశాక, వారి ఫోన్లను ట్యాప్ చేశారు. సమంత, నాగచైతన్య విడిపోవడానికి కూడా కేటీఆరే కారణ " మని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

కొందరు హీరోయిన్లు హడావిడిగా పెళ్లి చేసుకోవడానికి కేటీఆర్ కారణమని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. రకుల్‌ప్రీత్ సింగ్ తొందరగా పెళ్లి చేసుకోవడానికి కేటీఆరే కారణమని చెప్పారు. కొందరు హీరోయిన్లకు కేటీఆర్ డ్రగ్స్ అలవాటు చేశారని, హీరోయిన్లకు డ్రగ్స్ అలవాటుచేయడంతో పాటు కేటీఆర్ డ్రగ్స్ తీసుకున్నారని ఆరోపించారు.

N కన్వెన్షన్ హాల్ కూల్చకుండా ఉండాలంటే సమంత నాదగ్గర రావాలని కేటీఆర్ కండిషన్ పెట్టాడు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంత ను కేటీఆర్ దగ్గరికి వెళ్లాలని ఒత్తిడి చేశారు.కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పుకోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేక సమంత విడాకులు తీసుకుంది

కొంతమంది హీరోయిన్ల ప్రయివేట్ సంభాషణను రికార్డు చేసి, వాటిని హీరోయిన్లకు వినిపించి కొందరిని లోబర్చుకున్నారని ఆరోపించారు. తన మాట వినకపోతే రికార్డులు బయటపెడతానంటూ బెదిరించారని తెలిపారు. ఈ విషయం సినీ పరిశ్రమలో చాలామందికి తెలుసన్నారు.

కేటీఆర్‌కు తల్లి, అక్క, చెల్లెలు లేరా? అని సురేఖ ప్రశ్నించారు. తనపై బీఆర్ఎస్ వాళ్లు ట్రోలింగ్ చేస్తున్నప్పుడు, కేటీఆర్ ఎందుకు స్పందించలేదని అడిగారు. మంత్రి సీతక్క, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టినప్పుడు కూడా కేటీఆర్ మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మనసున్న మనిషిగా ఈ అంశంపై హరీశ్ రావు స్పందించారని అన్నారు.

బీఆర్ఎస్‌లో ఐదేళ్లు పని చేశా. తన వ్యక్తిత్వం ఏమిటో ప్రతి ఒక్కరికీ తెలుసు సురేఖ అన్నారు. ప్రభుత్వం తప్పు చేస్తే నిలదీయాలి. అంతేకానీ, వ్యక్తిత్వాలను చంపే ప్రయత్నం చేయకూడదు. బీఆర్ఎస్ లో రాజకీయ విలువలు దిగజారి పోయాయి. దుబాయ్ నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా నా పై నీచమైన పోస్టులు పెడుతున్నారు. అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేశా అన్నారు.

కేటీఆర్ అన్నట్లు దొంగ ఏడుపులు మాకు అవసరం లేదు. సినీ పరిశ్రమలో చాలా మంది విడాకులకు కేటీఆరే కారణం. ఎంతో మంది జీవితాలతో ఆడుకున్నారు. నాగచైతన్య సమంత విడాకులకు కేటీఆరే కారణం. ఎన్ కన్వెన్షన్ విషయంలోనే ఇది జరిగింది అన్నారు.

# 2029 నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్!

మొదటి పేజీ తరువాయి..

మనం ఆరోగ్యంగా ఉన్నామన్నా, శుభ్రమైన రోడ్లపై తిరుగుతున్నామన్నా దానికి కారణమైన పారిశుద్ధ్య కార్మికులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. వరద సమయంలో వారు బ్రహ్మాండంగా పనిచేశారు. మనం చేసే మంచి పనే ఎప్పుడూ శాశ్వతంగా గుర్తుంటుంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మచిలీపట్నంలో పర్యటించారు. విద్యార్థులతో కలిసి చెత్తను ఊడ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కూర్చుని స్వయంగా వారికి తేనీటిని అందించి కాసేపు ముచ్చటించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

### పింగళి వెంకయ్య పేరుతో మెడికల్ కాలేజీ నిర్మాణం

జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ దేశమంతా కదిలించారు. అహింసా పద్ధతిలో పోరాడారు. ఆయన సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శం. గాంధీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నామంటే అందుకు కారణం ప్రజాహితమైన ఆయన ఆలోచనలే. 1919లో గాంధీజీ మొదటిసారి కృష్ణా జిల్లాలో నిర్వహించిన సత్యాగ్రహ సభలో పాల్గొన్నారు. 1921లో అఖిల భారత మహాసభల్లో పాల్గొన్నారు. ఆ సమయంలో ఈ గడ్డపై పుట్టిన పుట్టిన పింగళి వెంకయ్య తాను రూపొందించిన జాతీయ జెండాను గాంధీజీకి అందించారు. స్వాతంత్ర్య ఉద్యమం, పోరాటంలో పింగళి వెంకయ్య ముందుండి పోరాడారు.

ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకునే శక్తిని ఇచ్చిన పింగళి వెంకయ్య ఈ గడ్డపై పుట్టిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం. స్వాతంత్ర్య పోరాటానికి ఊతమిచ్చిన ప్రాంతమిది. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఎందరో మహానుభావులు విద్యనభ్యసించారు...కానీ కొందరు స్వార్థపరులు ఆ కాలేజీని కబ్జా చేయాలని చూశారు. మహనీయుల స్ఫూర్తిని కాపాడతాం. ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తాం. పింగళి వెంకయ్య పేరుతో మెడికల్ కాలేజీ నిర్మిస్తాం అని సీఎం అన్నారు.

### చెత్తపన్ను రద్దు చేస్తున్నాం...

సమైఖ్యరాష్ట్రంలో 1998లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించాం. ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నా మనసుకు దగ్గరగా ఉంటుంది. అందరం ప్రశాంతమైన వాతావరణం కోరుకుంటున్నాం. 2014, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు...ఇది అభినందనీయం. అక్టోబర్ 2న స్వచ్ఛ సేవకులకు అవార్డులు ఇచ్చి, వారిని అభినందించాలని గతంలో ప్రతిపాదించాం. 2015లో మన రాష్ట్రంలో స్వచ్ఛ ఏపీకి శ్రీకారం చుట్టాం. 2019కి ముందు పట్టణాల్లో డివైడర్లకు రంగులు వేసి, పార్కులు అభివృద్ధి చేశాం. కానీ 2019లో భూతం వచ్చి వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసింది. ఎక్కడ చూసినా కుప్పలుగా చెత్తను పెట్టారు. చెత్తతో సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

కంపోస్ట్ ఎరువుల తయారు చేసి పంటలకు ఉపయోగించి ఎక్కడా చెత్త కనబడకుండా చేశాం. పట్టణాల్లో 2.43 లక్షల మరుగుదొడ్లు, 8,124 కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మించి 110 మున్సిపాలిటీలను ఓడీఎఫ్ గా ప్రకటించాం. గత పాలకుల నిర్వాకం కారణంగా రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా ఉంది. 365 రోజుల్లో ఆ చెత్తంతా తొలగించాలని మంత్రి నారాయణను ఆదేశిస్తున్నా. చెత్తపై పన్ను వేశారు తప్ప...చెత్త సరిగా తొలగించలేదు. చెత్తపై గత ప్రభుత్వం వేసిన పన్నును రద్దు చేస్తున్నాం. వచ్చే కేబినెట్ లో ఆమోదించి రద్దు చేస్తాం. నాడు గ్రామాల్లో 41.50 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం.

2018లో ఓడీఎఫ్ రాష్ట్రంగా ప్రకటించాం. 9,538 సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాలను నిర్మించాం...కానీ వాటిని గత



ప్రభుత్వం వినియోగించుకోకుండా రంగులు వేసుకుంది. విజయవాడ, గుంటూరులో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశాం. భవిష్యత్ లో ఎన్ని ప్లాంట్లు అవసరమవుతాయో ఏర్పాటు చేస్తాం. ప్రతి రోజూ విధిగా చెత్తను తొలగిస్తాం. టెక్నాలజీ ఉపయోగగించి భవిష్యత్తులో ఎక్కడా చెత్త లేకుండా చేస్తాం. పూడి పోయిన డ్రెయిన్లు డ్రోన్లతో గుర్తించి వరద సమయంలో క్లీన్ చేయించాం అని సీఎం తెలిపారు.

### రాజకీయ నేరస్తుల ఆటకట్టిస్తా...

గత పాలకుల శాపంతో బుడమేరుకు గండ్లు పడి వరదలు వచ్చాయి. ఎప్పుడూ లేని విధంగా వరదలు రావడంతో విజయవాడ అతలాకుతలమైంది. లక్షలాది మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. అందుకే వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను సాధారణ స్థితికి తీసుకొచ్చాం. వారి సేవల వల్లే వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు రాలేదు...ఇది మానవ సేవ అంటే. వరద బాధితులకు ఎవప్పుడూ లేని విధంగా ప్యాకేజీ ప్రకటించి ఇచ్చాం. ఒక్కో ఇంటికి రూ.25 వేలు అందించాను. మానవతా దృక్పథంతో ఆలోచించి సాయం అందించాం. పాడైపోయిన ద్విచక్రవాహనాలకు రూ.3 వేలు, మిగతా వాహనాలకు రూ.10 వేలు అందించాం.

బాధితులకు సాయం అందించేందుకు దాతలు కూడా పెద్ద ఎత్తున స్పందించారు. రూ.450 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలుగా అందించారు. అనంతపురం జిల్లాలో వైసీపీ నేతలు రథం తగలబెట్టి నెపం మనపై వెయ్యాలని చూశారు. నేరం చేసిన రెండు నిమిషాల్లోనే పట్టుకునే వ్యవస్థ ప్రభుత్వం వద్ద ఉంది. రాముడి విగ్రహ తల నరికితే నిందితులను పట్టుకోలేదు. దుర్గమ్మ వెండి సింహాలు మాయం చేసిన వారిపై చర్యలు లేవు. అందుకే రాష్ట్రంలో మళ్లీ అవసరమైన చోటల్లా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. నేరస్తులు రాజకీయ ముసుగులో ఉంటే ఎదురు దాడి చేస్తారు. అందుకే నేరస్తుల ఆట కట్టిస్తాం... అని సీఎం హెచ్చరించారు.

### నా తల్లి పడిన కష్టం ఏ ఆడబిడ్డా పడకూడదని..

నా చిన్నతనంలో మా తల్లి వంటగదిలో పడిన కష్టాలు చూశాను. నా తల్లి పడిన కష్టం ఏ ఆడబిడ్డ పడకూడదని ఆలోచించి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పథకానికి శ్రీకారం చుట్టాను. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుండి 3 గ్యాస్ సిలిండర్లు యేటా ఉచితంగా ఇస్తాం. ప్రతి ఇంటికి గ్యాస్, విద్యుత్ అందిస్తాం. 2025 మార్చి నాటికి మరుగుదొడ్లు లేని ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మిస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి



కుళాయి ద్వారా సురక్షిత మంచి నీళ్లిస్తాం.

జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం వినియోగించలేదు. మూడేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నీరందే లక్ష్యంతో నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నేను కూర్చుని నిర్ణయించి...డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. 2025 నాటికి ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.

2029 నాటికి అవసరమైన చోటల్లా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. ప్రతి ఒక్కరూ మీ పుట్టిన రోజు నాడు లేదా శుభకార్యం రోజున ఒక చెట్టు నాటండి. చెట్టు నాటడం మన నాగరికత. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. అమరావతి రాజధానిని కూడా నిర్మిస్తాం... అని ప్రకటించారు.

### 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి

మచిలీపట్నం మంచి సిటీ...బ్రిటీష్ వారి సమయంలో ఓ వెలుగు వెలిగింది. 2025 డిసెంబర్ నాటికి బందరు పోర్టు నిర్మిస్తాం. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోర్టు దుర్మార్గుల నిర్లక్ష్యంతో వెనక్కిపోయింది. బందరు పోర్టు పూర్తైతే ఇక్కడి వాసులకు అనేక లాభాలు కలుగుతాయి. బందరు నుండి రేపల్లెకు రైల్వే లైను ఏర్పాటుకు చొరవ తీసుకుంటాం. మచిలీపట్నంలో డ్రెయినేజీ 100 శాతం మంచిగా ఉండేలా చేస్తాం. గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేస్తాం. డంపింగ్ యార్డు క్లీన్ చేస్తాం. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం. మచిలీపట్నం బీచ్ ను స్వదేశీ దర్శనం పథకం కింద అభివృద్ధి చేస్తాం. మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తాం.

బందరు లడ్డు, రోల్డ్ గోల్డ్ నగల తయారీ పరిశ్రమను అభివృద్ధి చేస్తాం. ఈ రెండింటి కోసం ఎమ్ఎస్ఎమ్ఈ క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. కళంకారీ వస్త్ర పరిశ్రమకు న్యాయం చేస్తాం. ఫ్లెక్సీలను కంట్రోల్ చేయడానికి ఏపక్షంగా నిర్ణయం తీసుకోలేను... అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యం. ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ ను పెట్టుకుని విద్యుత్ తయారు చేయొచ్చు. వినియోగానికి పోను మిగిలిన విద్యుత్ ప్రభుత్వానికి విక్రయించవచ్చు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# సీఎం కంటే.. సెక్రటరీనే 'పవర్'ఫుల్లట


మొదటి పేజీ తరువాయి..


చేయలేరన్న సంకేతం ఇచ్చినట్లే కదా?.. ఇది వారిద్దరినీ అవమానించడమే కదా? అసలు సీఎంఓలో ఏం జరుగుతోంది? సీఎంకు సైతం తెలియకుండా, అధికారులు ఎలా అత్యుత్సాహం ప్రదర్శిస్తారు? ఇదీ ఇప్పుడు ఏపీ సచివాలయంలో హాట్ టాపిక్.

చంద్రబాబునాయుడు సీఎంగా ప్రమాణస్వీకారం చేసి మూడునెలల దాటింది. అయితే ఇప్పటిదాకా ఆయన సీఎం సీపీఆర్వోను నియమించలేదు. గతంలో ఆయన విపక్షనేతగా ఉన్నప్పుడు పీఆర్వోలుగా పనిచేసిన రమేష్, కిశోర్ అనే పీఆర్వోలే చంద్రబాబు వద్ద సీఎం పీఆర్వోలుగా కొనసాగుతున్నారు. ఇక మంత్రి లోకేష్ వద్ద చైతన్య, సుదీర్ఘకాలం నుంచి వ్యక్తిగత పీఆర్వోగా పనిచేస్తున్నారు. చైతన్య గతంలోనూ లోకేష్ మంత్రిగా చేసినప్పుడు, అధికార పీఆర్వోగా పనిచేశారు.

వీరంతా ఇప్పుడూ బాబు-లోకేష్ వద్ద పీఆర్వోలుగానే కొనసాగుతున్నారు. అయితే అధికారికంగా ఈ ముగ్గురికీ ఇప్పటిదాకా ఎలాంటి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు లేవు. వారికి ఇప్పటిదాకా పార్టీనే జీతాలిస్తున్నట్లు సమాచారం.

అయితే బాబు సీఎం అయిన తర్వాత, ఆయన సెక్రటరీ ప్రద్యుమ్న, ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను నియమించుకున్నారు. అందుకు ప్రద్యుమ్నను అభినందించాల్సిందే. ఎందుకంటే జగన్ జమానాలో సాక్షిలో పనిచేసే ఉద్యోగులకు డజన్ల మందిని వివిధ శాఖల్లో నియమించారు. పైగా ప్రద్యుమ్న నియమించిన వారు గతంలో పార్టీ ఆఫీసులో పనిచేసిన వారే.



SUPRABHATA DARSANAM

Report at: Vaikuntam Q Complex -1,Tirumala on 09/07/2024 at 02:00 AM

240708192225180

Tirumala Tirupati Devasthanams

Persons: 6
Laddu(s): 6

Service: Arjitha Sevas
Payment Mode: Card
Tr. DateTime: 08/07/2024 07:22 PM
Mobile No: 8886111112
Pilgrim Address:
Reference: Ref: PRADYUMNA P.S, IAS, SECRETARY TO CM, AP:PS to CM:EO ARRIVAL, 664956

Issued by: user1
Seva Amount (Rs): 1440/-
Adl.Laddu(s) (Rs.): 0/-
Total Amount (Rs.): 1440/-

| S.No. | Pilgrim Name | Age | Gender | ID Type | ID Number |
|---|---|---|---|---|---|
| 1 | P AMARNADHA REDDY | 37 | M | | |
| 2 | D YAMUNA | 34 | F | | |
| 3 | D BUJJAMMA | 53 | F | | |
| 4 | D HEMACHANDRA REDDY | 31 | M | | |
| 5 | P PRAKASH REDDY | 48 | M | | |
| 6 | P LAYASREE | 15 | F | | |

Important Information to the Pilgrims:

NOTE: This is an electronically generated document and does not require any signature.

Executive Officer

OM NAMO VENKATESAYA🙏🙏🙏

కానీ.. మూడునెలల నుంచి సీఎం చంద్రబాబు-మంత్రి లోకేష్ వద్ద పీఆర్వోలుగా పనిచేస్తున్న వారికి అపాయింట్‌మెంటు ఆర్డర్లు ఇవ్వకుండా, కేవలం తన వద్ద పనిచేసే వారికే ఆర్డర్లు ఇవ్వడంపైనే అభ్యంతరం వ్యక్తమవుతోంది. వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చిన తర్వాత, ప్రద్యుమ్న తన వద్ద పనిచేసే వారికి ఆర్డర్లు ఇచ్చి ఉంటే ఎలాంటి వివాదం ఉండేది కాదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వారిద్దరినీ సీఎం మీడియా కోఆర్డినేటర్లుగా నియమిస్తూ, వారికి నెలకు 90 వేల రూపాయల జీతం నిర్ణయిస్తూ, తాజాగా ఇచ్చిన ఉత్తర్వు వివాదంగా మారింది. అయితే వారిద్దరూ సీఎంఓలోని ఐదుగురు కార్యదర్శులకు పనిచేస్తారని, రియల్ టైం గవర్నెన్సు కోసం వారిని తీసుకున్నారని చెబుతున్నారు.

నిజానికి ఇప్పటివరకూ సీఎంఓలో.. మీడియా కో ఆర్డినేటర్ అనే పోస్టు లేదు. సీఎంసీపీఆర్ఓ పోస్టు అనేది ఉన్నప్పటికీ, దానిని ఇంకా భర్తీ చేయలేదు. అసలు ప్రద్యుమ్న సృష్టించిన పోస్టుకు, క్యాబినెట్ ఆమోదం లేదంటున్నారు. ఇటీవల సీఎంఓలో 78 పోస్టులు భర్తీ చేసేందుకు, క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. చివరకు అందులో కూడా మీడియా కో ఆర్డినేటర్ల పోస్టు లేదంటున్నారు. నిజానికి ప్రభుత్వం మారిన తర్వాత, సీఎంఓలో పోస్టులన్నీ రద్దయిపోతాయి. మళ్లీ కొత్త సీఎంఓ, దాని ప్రాధాన్యతల మేరకు కొత్తవారిని నియమించుకుంటుంది.

కాగా జిఓ ఇచ్చిన తర్వాత ర్యాటిఫికేషన్ కోసం పంపించే ఈ వ్యవహారం.. మిగిలిన వారిపై పెను ప్రభావం చూపే ప్రమాదం కనిపిస్తోంది. 2019-2022 నాటి జిఓలు చూపించి, వీరిని నియమించినట్లు కనిపిస్తోంది. కాగా వీరిని తొలుత సమాచారశాఖలో తీసుకుని.. అక్కడి నుంచి జీతాలు తీసుకుని, తన వద్ద పనిచేయించుకునేందుకు, ప్రద్యుమ్న చేసిన ప్రయత్నం ఫలించలేదని తెలిసింది. సమాచారశాఖలో అంతేసి జీతాలివ్వడం సాధ్యపడదని.. సమాచారశాఖ డైరక్టర్ శుక్లా స్పష్టం చేయడంతో, ప్రద్యుమ్న తానే సొంతగా, లేని పోస్టులు సృష్టించి జీఓలిచ్చినట్లు కనిపిస్తోంది.

ప్రద్యుమ్న నిర్వాకంతో.. ముఖ్యమంత్రి,మంత్రి ఒంటే ఒక సెక్రటరీ గొప్ప అనే భావన ఏర్పడేందుకు అవకాశం ఏర్పడింది. ఓవైపు మూడునెలల నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దగ్గర పనిచేసే పీఆర్వోలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు లేకుండా ఉన్న నేపథ్యంలో.. ఒక సెక్రటరీ తన వద్ద పనిచేసే అదే పీఆర్వోలకు ఏకంగా 90 వేల జీతం ఇవ్వడమే కాకుండా, సీఎం మీడియా కోఆర్డినేటర్లుగా నియమిస్తూ జీఓ ఇవ్వడమంటే.. ఇది సీఎం-మంత్రిని అవమానించడమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అంటే రాష్ట్రాన్ని పాలించే ఒక సీఎం-మంత్రి చేయలేని పనిని, కేవలం ఒక సెక్రటరీ చేయగలిగినప్పుడు సీఎం-మంత్రి ఎందుకు చేయలేకపోయారు? మూడునెలల నుంచి వారు తమ వద్ద పనిచేస్తున్న పీఆర్వోలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఎందుకు ఇప్పించలేకపోయారు? మరి ఆ ప్రకారంగా సీఎం గొప్పనా? ఆయన సెక్రటరీ గొప్పనా? ఇక సీఎం-మంత్రిని నమ్ముకునేదానికన్నా, ఐఏఎస్‌లను నమ్ముకోవడమే మంచిదన్న సంకేతం ఇస్తున్నారా? అన్న చర్చ మొదలయింది.

ఇది సుదీర్ఘకాలం నుంచి సీఎం-మంత్రి వద్ద పనిచేసే ఉద్యోగులలో, తప్పుడు సేం తాలు వెళతాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రద్యుమ్న అత్యుత్సాహంతో, ప్రస్తుతం ఎలాంటి అపాయింట్‌మెంట్ ఆర్డర్ లేకుండా సీఎం-మంత్రి లోకేష్ వద్ద పనిచేస్తున్న పీఆర్వోల ఆత్మస్థైర్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అది వారి పనితీరుపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

కాగా ప్రద్యుమ్న పనితీరుపై, గత మూడునెలల నుంచి విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. అసలు బాబు సీఎం అయిన తర్వాత ఆయనను సీఎంఓలోకి తీసుకోవడంపైనే, టీడీపీ సోషల్‌మీడియా సైనికులు కారాలు మిరియాలు నూరారు. కారణం.. ఆయన భార్య, వైసీపీ లీగల్‌సెల్‌లో చురుకుగా పనిచేయటమే. దానికి సంబంధించిన ఫొటోను జతపరిచి,



సోషల్‌మీడియాలో కామెంట్లు పెట్టిన విషయం తెలిసిందే. దానిపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన టీడీపీ సీనియర్లు.. అన్నీ తెలిసి ఆయనను సీఎంఓలోకి ఎలా తీసుకున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

తర్వాత కొద్దికాలం క్రితం.. ప్రద్యుమ్న సంతకంతో, వైసీపీ నేతకు టీటీడీ లెటర్ సిఫార్సు చేసిన వైనంపైనా టీడీపీ సైనికులు సోషల్ మీడియాలో నిప్పులు చెరిగారు. అది చాలాకాలం పాటు టీడీపీ వర్గాల్లో చర్చ అయింది.

జగన్ జమానాలో ఐఏఎస్‌ల అవినీతి-ఇష్టారాజ్యంపై టీడీపీ అనుకూల మీడియా వరస కథనాలు రాసింది. జగన్ ఐఏఎస్‌లను ఏవిధంగా వాడుకుంటున్నారో ఆ కథనాలు సవివరంగా వెల్లడించాయి. కీలకశాఖల్లో జరుగుతున్న అవినీతి-వాటికి కొమ్ముకాస్తున్న కొందరు ఐఏఎస్‌లపై విరుచుకుపడింది.

దానిపై ఐఏఎస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హోదాలో ప్రద్యుమ్న నిప్పులు చెరిగారు. మీడియా తమపై దుష్ప్రచారం చేస్తోందని, తాము నిబంధనల ప్రకారమే పనిచేస్తామని చెప్పారు.

ఇప్పుడు మళ్లీ సీఎంఓలో అసలు లేని పోస్టును సృష్టించి, తన వద్ద పనిచేసే వారికి ఉత్తర్వులివ్వడం కొత్త వివాదానికి దారితీసింది. మొత్తంగా సీఎం-మంత్రి చేయలేని పనిని.. సెక్రటరీ చేసి చూపించారన్న వ్యాఖ్యలకు ఆ జీఓ కారణమయింది.



## జగన్ సాబ్.. జర దేఖో

మొదటి పేజీ తరువాయి..

వ్యవహారమేనంటున్నారు.

తన బిడ్డలు క్రైస్తవులని ధైర్యంగా చెప్పడమే కాకుండా, వారితో తిరుమలలో డిక్లరేషన్ ఇప్పించిన పవన్‌ను చూసి, జగన్ సిగ్గుతో తలదించుకోవాలంటున్నారు. పవన్ ధైర్యాన్ని అటు క్రైస్తవ సమాజం కూడా మెచ్చుకుంటోంది.

నిజానికి జగన్ తాను హిందువా? క్రైస్తవుడా అన్నది ఇప్పటికీ చెప్పలేదు. కానీ ఆయన పెళ్లి, తండ్రి వైఎస్ అంత్యక్రియలన్నీ క్రైస్తవ పద్ధతుల్లోనే జరిగాయని ప్రపంచానికి తెలుసు. తాజాగా తాను నాలుగుగోడల మధ్య బైబిల్ చదువుతానని జగనే స్వయంగా వె ల్లడించారు.

ఇప్పటివరకూ ఒక్కసారి కూడా భార్యతో కలసి తిరుమల వెళ్లలేదు. అయినా తిరుమల వెళ్లినప్పుడు, హిందూ సాంప్రదాయాలను గౌరవిస్తూ.. డిక్లరేషన్ ఇవ్వాలన్న కనీస స్పృహ కూడా లేకపోవవడంపై, ఇప్పటికీ విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.

పైగా డిక్లరేషన్‌పై ప్రశ్నించిన వారిని ఇదేం దేశం? ఇదేం సెక్యులరిజం అంటూ విరుచుకుడిన కొద్దిరోజుల తర్వాత.. మైనర్ అయిన పవన్ కల్యాణ్ బిడ్డ, క్రైస్తవురాలయి ఉండి కూడా హిందూ ధర్మంపై గౌరవంతో డిక్లరేషన్ ఇవ్వడంతో, జగన్ పరువుపోయినట్లయింది. ఫలితంగా అందరూ జగన్-పవన్‌బిడ్డ జ్ఞానాన్ని పోల్చే పరిస్థితి ఏర్పడింది.

దీనితో సోషల్‌మీడియాలో నెటిజన్లు.. జగన్.. ఆ చిన్నపిల్లను చూసి నేర్చుకో.. నీ చదువు-సంస్కారం ఎందుకు? గాడిదలు కాయడానికా?.. చిన్నపిల్లయిన పవ న్ బిడ్డకు ఉన్న జ్ఞానం కూడా నీకు లేకపోతే ఎలా?.. పెంపకం అంటే అలా ఉండాలి. పవన్ చెప్పిన వెంటనే ఆ చిన్నపిల్ల చూడు? ఎంత శ్రద్ధగా డిక్లరేషన్‌పై సంతకం పెట్టిందో? నువ్వూ ఉన్నావు ఎందుకు?.. నువ్వు చేసిందే తప్పు. పైగా దేశాన్ని-సెక్యులరిజాన్ని విమర్శిస్తావా? అంటూ సోషల్‌మీడియా సైనికులు చెడుగుడు ఆడుకుంటున్నారు.

కాగా డిక్లరేషన్ అంశంపై ఇటీవల జగన్‌పై, పవన్ విమర్శనాస్త్రాలు సంధించారు. దానితో రంగంలోకి దిగిన వైసీపీ సోషల్‌మీడియా.. పవన్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ ప్రారంభించింది. క్రైస్తవులతో పవన్ గతంలో నిర్వహించిన సమావేశాలకు సంబంధించిన వీడియోలు విడుదల చేసింది. అయితే.. తాజాగా తన తిరుమల పర్యటనలో, తన బిడ్డతో డిక్లరేషన్‌పై సంతకం చేయించడం ద్వారా, వైసీపీ సోషల్‌మీడియా నోళ్లు మూయించగలిగారు.

ఏదేమైనా క్రైస్తవురాలయిన పవన్ బిడ్డ తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వడం.. సీఎంగా పనిచేసిన జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోగా, అది అడిగిన వారిపై ఇదేం దేశం అంటూ ఎదురుదాడి చేయడం మరోసారి చర్చనీయాంశమయింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 03, అక్టోబర్ 2024 ‖

శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ ద్వారా 4,500 కోట్లు , 15 ఆర్థిక సంఘం ద్వారా 2 వేల కోట్లు మొత్తం 6500 కోట్లు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌ను ఘనంగా సత్కరించి, రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.






## పరిశుభ్రత జీవన విధానంలో భాగం కావాలి

● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మచిలీపట్టణం,మహానాడు:** పరిశుభ్రత ప్రతీఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. స్థానిక ఏ జె. కళాశాల ఆవరణలో 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్యక్రమంలో అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామాల అభివృద్ధి ద్వారానే సాధ్యమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పరిస రాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు, అంటువ్యాధులు మన దరిచేరవన్నారు. మహాత్మాగాంధీ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు.

పల్లెల అభివృద్ధిని గత ప్రభుత్వం అలక్ష్యం చేసిందని, 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమం ద్వారా మళ్లీ పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో పలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను కలిసి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆ ప్రాంతంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మచిలీపట్నంలోని డంపింగ్ యార్డ్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు.

రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి , ఎమ్మెల్సీ కంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే లు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్ , వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, ప్రభృతులు పాల్గొన్నారు.



గుంటూరు, చంద్రమౌళి నగర్ సిద్ధార్థ గార్డెన్స్‌లో చేనేత, జౌళీ శాఖ వారిచే ఏర్పాటు చేసిన హాత్ ఖర్గా మేళాను మంత్రి సవిత, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రారంభించారు.

## మంత్రి కొండ సురేఖకు లీగల్ నోటీసులు

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు:**



తెలంగాణ మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు లీగల్ నోటీసులు పంపారు. మంత్రి చేసిన అడ్డగోలు వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తనకు సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్‌పై అసత్యాలు మాట్లాడరని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు నాగచైతన్య, సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ దుర్వేశపూర్వక వ్యాఖ్యలు చేశారని, కేవలం తన గౌరవానికి, ఇమేజ్‌కి భంగం కలిగించాలనే లక్ష్యంతోనే అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసుల్లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ కక్షతో, రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును కొండా సురేఖ వాడుకుంటున్నారని.. మహిళ అయిఉండి సాటి మహిళ పేరును, సినిమా నటుల పేరును వాడుకొని వారి వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడడం దురదృష్టకరమన్నారు.



## అంగరంగ వైభవంగా రాష్ట్ర పండుగగా వైభవం నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు

ఉత్సవాలకు హాజరై అమ్మ వారికి ప్రభుత్వం తరుపున నూతన వస్త్రాలు, కానుకలు అందచేసిన కేంద్ర ,రాష్ట మంత్రివర్యులు, అభివృద్ధి ప్రధాతలు, చెప్పింది చేసి చూపించే చరిత్ర కారులు, గౌరవ కింజరాపు అచ్చెన్నాయుడు, యూత్ ఐకాన్ కింజరాపు రామ్మోహన్నాయుడు , గౌరవ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎంఎల్ప లు, గొండు శంకర్, బగ్గు రమణ మూర్తి, మంత్రులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు.

# పేదలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన బాబు

● తలారి గంగమ్మ, కవిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వం

● ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పుచ్చకాయలమడ గ్రామానికి చెందిన తలారి గంగమ్మ కుమారుడు అశోక్ కుమార్ కు ఎలక్ట్రికల్ ఆటో, కవిత భర్త వైద్యం ఖర్చులకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేసిన జిల్లా కలెక్టర్, పత్తికొండ ఎమ్మెల్యే

**కర్నూలు,మహానాడు:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.. మీ కష్టాలు నేరుగా చూసి మీకు అండగా ఉండడానికే పేదల సేవలో అనే కార్యక్రమం తీసుకొచ్చామని ముఖ్యమంత్రి మంగళవారం పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామంలో నిర్వహించిన పేదలకు సేవలో కార్యక్రమంలో ప్రజలతో చెప్పారు.

పింఛన్ల పంపిణీలో భాగంగా మంగళవారం పుచ్చకాయలమడ గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకున్నారు.. తలారి గంగమ్మ ఇంటికి వెళ్లిన సందర్భంగా తన చిన్న కుమారుడు అశోక్ పదో తరగతి చదివి అద్దె ఆటో నడుపుతున్నాడని, ఎలక్ట్రికల్ ఆటో కావాలని గంగమ్మ ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి రేపే ఎలక్ట్రికల్ ఆటో అందచేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ను ఆదేశించారు..

అదే గ్రామానికి చెందిన కవిత తన భర్త రాముడుకి కర్నూలు నగరంలోని అమీలియో ఆసుపత్రిలో నరాల వ్యాధికి సంబంధించి ఆపరేషన్ చేస్తున్నారని ఆర్థికంగా సాయం చేయాలని రాష్ట్ర ముఖ్య



మంత్రి వర్యులను కోరారు. వెంటనే ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కవిత భర్త వైద్య సేవల నిమిత్తం లక్ష రూపాయల చెక్కును ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు..

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ . బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు బుధవారం కలెక్టరేట్‌లో అశోక్ కుమార్‌కు రూ.3.8 లక్షల విలువ కలిగిన ఎలక్ట్రికల్ ఆటోను, కవితకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ కవిత ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు.

గంటల వ్యవధిలో ఎలక్ట్రిక్ ఆటో సమకూర్చడం నమ్మలేకపోతు న్నానని అశోక్ తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు గారు ఆటో పంపించడం చాలా ఆనందంగా ఉందని, తన జీవితంలో చాలా మంది నేతలను చూశానని.. కానీ చంద్రబాబు లాంటి నేతను ఎప్పుడు చూడలేదని అశోక్ ధన్యవాదాలు తెలియజేశారు.

చంద్రబాబు రుణం తీర్చుకోలేమని.. తన కష్టాన్ని తీర్చి, ముఖ్యమంత్రి తన కుటుంబాన్ని ఆదుకున్నారని, ఆయన చేసిన మేలును తమ కుటుంబం ఎప్పుడూ మరచిపోదని కవిత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపింది..

అశోక్ కుమార్‌కి ఇచ్చిన పియోగియో అపే కంపెనీ కి చెందిన ఎలక్ట్రిక్ ఆటోలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు లు ప్రయాణం చేసి, ఆటో డ్రైవర్ అశోక్ కుమార్‌కి బోనీ రూపంలో డబ్బును అందజేశారు..రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎపుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే శ్యాం బాబు లబ్ధిదారులకు ధైర్యం చెప్పారు.

కార్యక్రమంలో డిఆర్ఓ చిరంజీవి, కర్నూల్ ఆర్డీవో శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, పుచ్చకాయలమాడ గ్రామ పెద్ద సాంబశివారెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.







# బందరు పోర్టును 2025 నాటికి పూర్తి చేస్తాం..

● పోర్టు నిర్మాణానికి అవసరమైన భూమిని అందిస్తాం

● బందరు పోర్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

**మచిలీపట్నం,మహానాడు:**

2025 నాటికి బందర్ పోర్టు పనులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రూ.3,669 కోట్ల అంచనాతో చేపట్టిన పోర్టును వైసీపీ ప్రభుత్వంలో వేగం లేకపోవడంతో 24 శాతం మాత్రమే పూర్తయిందన్నారు. బందరుపోర్టు పనులను బుధవారం పరిశీలించిన సీఎం పనుల పురోగతిపై పోర్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడారు. పోర్టు నిర్మాణానికి అవసరమున్న మరో 38.32 ఎకరాల భూమిని అందిస్తామన్నారు. పోర్టు పనులు పూర్తైతే మొదట నాలుగు బెర్త్ లు ఏర్పాటు అవుతాయని, మాస్టర్ ప్లాన్ ప్రకారం 16 బెర్త్ ల దాకా ఏర్పాటు చేయవచ్చన్నారు. పోర్టు పూర్తైతే మచిలీపట్నం అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని, అమరావతి రాజధానికి కూడా ఈ పోర్టు దగ్గరగా ఉంటుందన్నారు.

అవసరమైన రోడ్లు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ స్ట్రీమ్ లైన్, నీటి సదుపాయం కల్పిస్తామన్నారు. కంటైనర్ పోర్టు కింద ఇంటిగ్రేడ్ చేస్తే తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ పోర్టు కోసం యేళ్ల కొద్దీ ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ప్రాధాన్యతను గుర్తించి తాను పోర్టు పనుల ప్రారంభిస్తే తర్వాత వచ్చిన పాలకులు విధానాలు మార్చి నిర్లక్ష్యం చేశారన్నారు.

తాను కూడా మార్చితే విధ్వంసం చేసినట్లు అవుతుందని.. పనులను యథావిధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోర్టుకు అనుసంధానంగా పరిశ్రమలు తెస్తామని, బీపీసీఎల్ ఏర్పాటుపైనా త్వరలో క్లారిటీ వస్తుందన్నారు. పోలీస్ ల్యాండ్‌లో కట్టిన వైసీపీ కార్యాలయంపై సమాచారం సేకరించి యాక్షన్ తీసుకుంటామని సీఎం అన్నారు.

### బందరు పోర్టును సందర్శించిన బాబు

కృష్ణా జిల్లాలో పర్యటనలో భాగంగా మచిలీపట్టణం చేరుకున్న



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పర్యటనలో స్వల్ప మార్పు చేసుకున్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి చేసిన విజ్ఞప్తి మేరకు మచిలీపట్టణం పోర్ట్ ను అధికారులతో కలిసి బుధవారం ముఖ్యమంత్రి పరిశీలించారు.

అధికారులు, పోర్ట్ ఇంజినీర్లతో కలిసి బందరు పోర్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించి, క్షేత్రస్థాయిలో అక్కడి పరిస్థితులను పరిశీలించి వాటి వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ పనులు ఏ మేరకు పూర్తి అయ్యాయి, ఇంకా చేపట్టవలసిన పను లను గురించి అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ,



ఎమ్మెల్సీ కంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే లు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్ , వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ ,జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ,, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, పోర్ట్ ఇంజనీర్ తులసీదాస్, ప్రభృతులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న డిప్యూటీ సింఎం పవన్ కళ్యాణ్, అనంతరం రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం చేస్తున్న వేద పండితులు, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన భవనంలో అన్నప్రసాదాలు తీసుకుంటున్న డిప్యూటీ సీఎం.









జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

# రైతన్నలు పడుతున్న గోస చూడాలి

- తుమ్మలది తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది
- బీజేపీలో కాదు కాంగ్రెస్‌లోనే కుర్చీల కోసం కుమ్ములాటలు
- బీజేపీ ప్రజా ప్రతినిధుల పక్షాన రైతులు ఆదుకోవాలని, వారికి భరోసా కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేసిన మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

రేవంత్‌రెడ్డి రాజ్యంలో గోసడుతున్న రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. మహేశ్వర్‌రెడ్డి లేఖ పూర్తి పాఠం ఇదీ.

బీజేపీ రైతులకు అండగా ఉంటుందని ఒక భరోసా కల్పించాం. కాంగ్రెస్ అరాచక ప్రభుత్వం ను నడిపిస్తుంది. దుర్మార్గపు పాలన చేస్తున్న కాంగ్రెస్ మెడలు వంచేలా కార్యక్రమాలు చేపడతాం. రేవంత్ రెడ్డి తాను ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం తో రైతన్నలు పడుతున్న గోస చూడాలి. వడ్లకు బోనస్ ఇవ్వడం లేదు.. ఇతర పంటలకు ఇస్తానన్న బోనస్ మర్చిపోయారు.

మా దీక్షతో తప్పు తెలుసుకుని రైతులకు మంచి చేస్తారు అనుకున్న. తుమ్మల నాగేశ్వరరావుది తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది. ఆయన పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. ఢిల్లీ కాంగ్రెస్ లో అయనకు పెద్దగా పట్టులేదు.హామీలను నెరవేర్చకుండా ఉన్న ప్రభుత్వ వైఫల్యాలు తుమ్మల నాగేశ్వరరావుపై పడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎరువులకు 20వేలపై చిలుకు సబ్సిడీ ఇస్తుంది. ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ బీజేపీ పార్టీ.మహారాష్ట్రలో యూపీలలో ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేశాం. తప్పుడు హామీలను ఇచ్చి గద్దెనెక్కదలచుకోవడం లేదు.

13 వేల కోట్ల రుణమాఫీ ఎప్పటి వరకు అకౌంట్ లలో వేస్తారు. 2 లక్షల వరకు మాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ది.వెంటనే



రైతుల ఖాతాలో రుణమాఫీ జిమ్ చేయాలి. 17933 కోట్ల రూపాయలు ఎవరి ఖాతాలో వేశారో లిస్ట్ విడుదల చేయాలి. మిగిలిన రైతులు ఎంత మంది ఉన్నారు వారికి ఎప్పుడు రుణమాఫీ చేస్తారో చెప్పాలి.

రైతులకు మూడు లక్షల వడ్డీ లేని రుణాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి. తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని మరచి పోయాడా? బీజేపీలో కాదు కాంగ్రెస్‌లోనే కుర్చీల కోసం కుమ్ములాటలు ఉంటాయి. నిన్న మేం చేపట్టిన దీక్ష లో మా ప్రజా ప్రతినిధులం అందరం పాల్గొన్న సంగతి చూడలేదా?

# కొండా సురేఖ వ్యాఖ్యలపై లీగల్ చర్యలు

- కొండా సురేఖ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మహానాడు:

ప్రపంచ బ్యాంకుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యి మూసీ సుందరీకరణ అంటున్నారు.రేవంత్ రెడ్డి కుట్రకు పోలీసులు పావులు అవుతున్నారు. హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతా రోహిత్కేటీఆర్ కాన్వాయ్ ను అడ్డుకున్నట్లు ట్వీట్ చేశారు

మూసీ సుందరీకరణ పేరుతో లక్షా 50 వేల కోట్ల అవినీతిని బిఆర్ఎస్ అడ్డుకున్నది కాబట్టి బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కొండా సురేఖతో అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయిస్తున్నారు.

రేవంత్ రెడ్డి ధనదాహానికి హైడ్రా ఆయుధంలా మారింది.రేవంత్ రెడ్డి బండారం త్వరలో బట్టబయలు అవుతుంది. శ్రీలంకలో రాజపక్సే సోదరులపై ప్రజలు తిరుగుబాటు చేసినట్లు తెలంగాణలో రేవంత్ రెడ్డిపై తిరుగుబాటు తప్పదు. రేవంత్ రెడ్డి ప్రపంచ బ్యాంకు వైపు ఉన్నారు.ప్రపంచ బ్యాంకు ఏజెంట్లు ఎన్ని దాడులు చేసినా మేము ఎదుర్కొంటాము కొండా సురేఖకు మంత్రివర్గంలో ఉండే అర్హత లేదు. కొండా సురేఖ వ్యాఖ్యలపై లీగల్‌గా ముందుకు వెళ్తాము. కొండా సురేఖ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి. కొండా సురేఖ తన వ్యాఖ్యలను




వెనక్కి తీసుకోవాలి. కొండా సురేఖ వ్యాఖ్యలు కాంగ్రెస్ నీచ సంస్కృతికి నిదర్శనం.

# రెండు నాల్కల రేవంత్‌రెడ్డి

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట..!
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో గుండా రాజ్యం కొనసాగుతున్నది. పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం ఏది చెబితే దాన్నే శిరసావహిస్తున్నారుఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి కావచ్చు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పై దాడి కావచ్చు, ముషీరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి కావచ్చు, తెలంగాణ భవన్ పై దాడి కావచ్చు, ఇవన్నీ ముఖ్యమంత్రి కనుసన్నలలో జరిగాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు..



హైడ్రా మూసీ కూల్చివేతల భయంతో గంధ శ్రీకుమార్ (55) అనే వ్యక్తి గుండెపోటుతో ఈరోజు ఉదయం మృతి చెందాడని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ప్రజల ప్రాణాలను తీస్తున్నది.

ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట. నిరుపేదల ఇల్లు కూలగొడుతున్నాం మరి వారి పరిస్థితి ఏంటి అని దయకాని కరుణ కానీ, విచక్షణ కాని ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేదు. ప్రజల మాన ప్రాణాలు రక్షించాల్సిన ముఖ్యమంత్రి, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు.

ఇందులో చాలా మంది రిటైర్మెంట్ ఉద్యోగాలు ఉన్నారు.. వీళ్ళు జీవితాంతం కష్టపడి కూడబెట్టుకున్న డబ్బులతో కొనుక్కున్న ఇండ్లను కూలగొట్టిండ్రు.

అనుమతులు ఇచ్చిన అధికారులు బాగానే ఉన్నారు. ఇళ్లు ను నిర్మించి ఇచ్చిన బిల్డర్లు బాగానే ఉన్నారు.కానీ కొనుక్కున్న వారు మాత్రం తమ జీవితంలో ఇంకో ఇళ్లు కట్టుకోగలరా? ఈ మాత్రం జ్ఞానం లేకుండా రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవహారం జరుపుతోంది.

# ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం!

- ఎన్నారై ఇన్వెస్టర్లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

దల్లాస్/అమరావతి, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ లో ఎన్ఆర్ఐలు పెట్టుబడులు పెట్టడానికి ఇది సరైన సమయమని ఏపీ ఎంఎస్ఎంఇ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. దల్లాస్‌లో ఎన్ఆర్ఐ తెలుగుదేశం ఆధ్వర్యంలో ఇన్వెస్టర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక పోర్టల్ ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా పెట్టుబడులు పెట్టేవారు అన్ని రకాల అనుమతులు పొందడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఎన్ఆర్ఐ లు తగిన ప్రతిపాదనలతో రావాలని పిలుపు ఇచ్చారు. వారికి కావాల్సిన అన్ని రకాల వసతులు, అనుమతులు వెంటనే ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని వివరించారు.

ఔత్సాహిక పెట్టుబడిదారులు తమ ప్రతిపాదనలతో ప్రభుత్వాధికారుల చుట్టూ తిరిగే రోజులకు ఈ ప్రభుత్వంలో కాలం చెల్లిందని చెప్పారు. ప్రభుత్వం రూపొందిస్తున్న యాప్ లో రిజిస్టరు అయిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారులే వర్చువల్ కాల్స్ ద్వారా పెట్టుబడిదారులకు అందుబాటులోకి వస్తారని అన్నారు. వారితో టచ్ లో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని రకాల సహకారం అందిస్తారని వెల్లడించారు.

ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం వంటిదని మంత్రి సూచించారు. రాష్ట్రంలో సంవత్సరానికి 50 వేల మంది విద్యార్థులకు చివరి సెమిస్టర్ నుంచి ఐటీ శిక్షణలు కూడా అందివ్వబోతున్నామని ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. ఇందుకోసం ఐబిఎం ఇతర ఐటీ కంపెనీలతో ఒప్పందాలు కూడా చేసుకుంటున్నట్టు తెలిపారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వ




సహకారంతో కెపాసిటీ బిల్డింగ్ సెంటర్లు పెడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఐ టీడీపీ కన్వీనర్ కోమటి జయరాం అధ్యక్షత వహించారు. సుధీర్ చింతమనేని, కె.సి. చేకూరి, రవీంద్ర చిట్టూరి, వినోద్ ఉప్పు, సతీష్ కొమ్మన, కిషోర్ చలసాని, కృష్ణమోహన్ దాసరి తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణ గుళ్లపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# నాగార్జున, సమంతను ఎన్నిసార్లు రోడ్డుకు ఈడుస్తారు?

- కొండా సురేఖ ఏమైనా బ్రోకర్ పని చేసిందా?
- కొండా సురేఖపై పరువు నష్టం దావా
- కేటీఆర్‌పై ఇంకోసారి మాట్లాడితే మీ నాలుక చీరేస్తాం
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తుల ఉమ

హైదరాబాద్,మహానాడు:

కేటిఆర్‌ను ఉద్దేశించి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. ఏమి పని లేకనే కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులపై కొండా సురేఖ సీతక్క ఎందుకు మాట్లాడలేదు?

బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ ఓర్వలేక కేటీఆర్‌పై కొండా సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. సినిమా పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారు.సినిమా పరిశ్రమలో ఉన్న మహిళలను కేటీఆర్‌కు అంటగడతారా? కొండా సురేఖ నోటి దురుసు గురించి అందరికి తెలుసు. కొండా సురేఖ ఇట్లాగే మాట్లాడితే కోర్టుకు ఈడుస్తాము.

మహిళా మంత్రులను శికండిలాగా పెట్టుకుని రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. కొండా సురేఖను అందరూ అసహాయించుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో మానుకోటలో కొండా సురేఖ ఏం మాట్లాడారో అందరికి తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలపై సినిమా ఇండ్రస్ట్రీలో ఉన్న మహిళలు స్పందించాలి. కొండా సురేఖ సినిమాలు నిర్మించారు. కొండా సురేఖపై పరువు నష్టం దావా వేస్తాము. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా నాగార్జున,సమంతను ఎన్ని సార్లు రోడ్డుకు ఈడుస్తారు? మీ నోళ్ళను యాసిడ్ తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోము.



కేటీఆర్ పై ఇంకోసారి మాట్లాడితే మీ నాలుక చీరేస్తాం. ట్రోల్ చేసిన వారిపై మీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? కొండా సురేఖ ఏమైనా బ్రోకర్ పని చేసిందా? కొండా సురేఖ ఖబడ్దార్.కొండా సురేఖ చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసు.

# నిబద్ధతతో పనిచేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

- ప్రతి సెక్టార్‌లోని అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలి.
- భక్తుల మనోభావాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలి.
- ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ,మహానాడు:

ఈనెల మూడవ తేదీ నుంచి జరిగే దసరా ఉత్సవాలను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో, నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు.

బుధవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో దసరా ఉత్సవాలకు సంబంధించి బాధ్యతలు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు భవాని దీక్ష విరమణ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు–2024 జరగనున్న నేపథ్యంలో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికార బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీనియర్ అధికారులు, సిబ్బందిని ఈ బృందాల్లో భాగస్వాములను చేసినట్లు వివరించారు.

26 సెక్టార్లలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9 గంటల వరకు, రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు మూడు షిఫ్టుల్లో బృందాలను నియమించినట్లు తెలిపారు. జిల్లా అధికారులతో పాటు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఎండోమెంట్, మున్సిపల్ కార్పొరేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రత్యేక బృందాల్లో ఉంటారని వివరించారు.



డ్యూటీ పాయింట్ల వద్ద అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. భక్తుల మనోభావాలకు గౌరవిస్తూ క్రమశిక్షణతో పనిచేయాలని పేర్కొన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించారు.

ప్రతి భక్తుడూ సులువుగా అమ్మవారి దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని.. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సృజన సూచించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్. ఎం.ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య, డీఆర్వో వి. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# కుసంస్కారి కేటీఆర్

- కేటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర అగ్రహం

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజం చాటుకున్నాడు. ఎంగిలిపూల బతుకమ్మరోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం మన దురదృష్టం.మా నోళ్లను పినాయిల్‌తో కడగాలనీ మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి.

పండగ పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయింది. రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అన్నాడు. బతుకమ్మ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మా గురించి చానా చులకనగా గా మాట్లాడారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే మీకు బుద్ధి చెప్పేవారు.

మహిళా మంత్రులను పదే పదే కించపరుస్తూ, తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నాడు. చాటుమాటుగా నాలుగు గోడల



మధ్య మాట్లాడటం కాదు.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడు. నేనెప్పుడూ వ్యక్తిగతంగా ఎవరిని దూషించలేదు. నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా దూషించినట్లు ఆధారాలు చూపిస్తావా?

రాజకీయాల్లో మేము ఉండకూడదన్న లక్ష్యం తోనే, టిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా మా పై పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తున్నారు. కనీసం సొంత సోషల్ మీడియాను కట్టడి చేయాలన్న సభ్యత కేటీఆర్‌కి లేదు. నువ్వు ఇలానే రెచ్చిపోతే రేపు మీ కుటుంబ సభ్యులు తలదించుకోవాల్సి వస్తుంది.

# తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోండి

- డెడ్‌లైన్... 4వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట!
- ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి

విశాఖపట్నం, మహానాడు:

విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన నాలుగు వేల మంది కార్మికులను ఈ నెల నాలుగోతేదీ మధ్యాహ్నం ఒంటిగంటలోపు విధుల్లోకి తీసుకోవాలని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద రోడ్డుపై బుధవారం బైఠాయించి ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే... ఈ నెల 4న మధ్యాన్నం ఒంటి గంట లోపు తొలగించిన 4200 మంది కాంట్రాక్టు కార్మికులను విధుల్లో తీసుకోవాలి. లేకుంటే ప్లాంట్ ఆవరణలోనే తొలగించిన కార్మికులకు అండగా నిరాహార దీక్ష కు దిగుతా.. నాలుగు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వలేదు. నోటీసు ఇవ్వకుండా తొలగించడం దుర్మార్గం.




విశాఖ స్టీల్ ఆంధ్రులకు తలమానికం. కాంగ్రెస్ హయంలో ప్లాంట్ లాభాల్లో ఉంది.

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయే సరికి ప్లాంట్ ను నీరు గార్చారు. అంచెలంచెలుగా ప్లాంట్ ను దెబ్బ తీశారు. ఇది చాలా దుర్మార్గం. 32 మంది బలిదానాలు తో ప్లాంట్ ఏర్పడింది. ఎంతో మంది భూములు స్వచ్ఛందంగా ఇచ్చారు. విశాఖ కు సొంత మైన్ లేదు. ప్లాంట్ కి ఇచ్చే ముడిపదార్థాలు ధరలు పెంచారు. పాలకులు సిక్ ఇండస్ట్రీగా మార్చారు. అవిటి ప్రాజెక్టు, కుంటి ప్రాజెక్టుగా చిత్రీకరిస్తున్నారు. నష్టాల సాకు చూపి అమ్మాలని చూస్తున్నారు. ఆదుకొనే చిత్తశుద్ధి ఎవరికీ లేదు. కాంగ్రెస్ హయంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఈ ప్లాంట్ విస్తరణ చేశారు. 3 మిలియన్ టన్నుల సామర్థ్యం నుంచి 7




మిలియన్ టన్నులు పెంచారు. 20 మిలియన్ టన్స్ కి పెంచేలా బ్లూ ప్రింట్ రెడీ చేశారు. ఒకప్పుడు 7 మిలియన్ టన్స్ ఉత్పత్తిచేసే ప్లాంట్‌నీ 1 మిలియన్ టన్స్‌కి తగ్గించారు. ఉత్పత్తి తగ్గడానికి ఈ పాలకులే కారణం. గత 10 ఏళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కూడా పట్టించుకోలేదు. జగన్‌కి నష్టాల్లో ఉన్నట్లు తెలియదట. బాబు హామీ ఇచ్చాడట.. కానీ అమలు కాలేదు. విశాఖ భూముల మీద మోడీ కన్ను పడింది. కార్మికులు గత 13 వందల రోజులుగా చేస్తున్న దీక్ష ప్రభుత్వాలకు కనిపించడం లేదు. ఇద్దరు కార్మికులు కూడా చనిపోయారట

కేంద్రంతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు కి ఎందుకు సంబంధం ఉండదు? భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబు కి ఉంది. వైఎస్ఆర్ హయంలో విశాఖ ప్లాంట్ కోసం అనంతపురం లో ఒక మైన్ కూడా ప్లాన్ చేశారు. వైఎస్ఆర్ మరణం తర్వాత సొంత మైన్ ఇచ్చే భాధ్యత ను కేంద్రం మరిచింది. వైఎస్ఆర్ మరణం తర్వాత ఎవరికి ప్లాంట్ కష్టాలు పట్టలేదు. విశాఖ సెంటిమెంట్ తో కూడిన ప్లాంట్ అన్నారు. సెంటిమెంట్ అయితే 4 వేల మందిని ఎలా తీసేశారు. 30 ఏళ్ల నుంచి పని చేస్తున్న వాళ్ళు సెంటిమెంట్ కాదా? విశాఖ స్టీల్ కష్టాలు పట్టని కేంద్రంతో చంద్రబాబు ఎందుకు పొత్తు పెట్టుకున్నారు. బాబు, పవన్ సమాధానం చెప్పాలి. ఎందుకు మద్దతు ఇస్తున్నారో సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ తక్షణం ఇక్కడకు రండి. కార్మికులకు భరోసా ఇవ్వండి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. ఒకరి మీద ఒకరు నెపం మోపకండి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలి. విశాఖ ప్రైవేటీకరణ ఆపాలి

విశాఖ ప్లాంట్‌కి నిధులు కేటాయించాలి. సొంతమైన్ ఇవ్వాలి. విధుల నుంచి తొలగించిన 4 వేల మందికి తక్షణం ఉద్యోగాల్లోకి తీసుకోండి. 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. సెయిల్‌లో విలీనం చేయాలి. మా డిమాండ్లు పరిష్కరించకపోతే ఇదే ప్లాంట్ ఆవరణలో షర్మిలా రెడ్డి దీక్ష చేస్తుంది. అవసరం అయితే రాహుల్ గాంధీని కూడా తీసుకు వద్దాం.

5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

# వరద సాయం కింద రాష్ట్రానికి 1400 కోట్లు ఇచ్చాం

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

ఏలూరు, మహానాడు: వరద సాయం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 1400 కోట్లు ఇచ్చిందని, గాంధీ జయంతి రోజున మహిళా సాధికారత పురస్కరించుకొని మహిళలకు చెక్కులు పంపిణీలో పాల్గొనటం నా అదృష్టమని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఏలూరులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గాంధీ జయంతి రోజున రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం సంతోషంగా ఉందని, డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిపోయింది.. ప్రజల హితానికి



పెద్దపీట వేస్తున్నాం... సమర్థవంతమైన నాయకత్వాన్ని సాగిస్తూ సుపరి పాలన అందిస్తున్నామని ఆమె చెప్పారు.



## పారా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తాం

● ప్రతిభ కనబరచిన షేక్ అర్షద్‌కు అభినందన

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో ఏఎమ్ఎఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా నేతృత్వంలో పారా క్రీడాకారులు మంత్రి లోకేష్ ను కలిశారు. ఇటీవల పారిస్‌లో నిర్వహించిన పారాలింపిక్స్‌లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచిన షేక్ అర్షద్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి మద్దతుగా నిలుస్తామన్నారు.



నరసరావుపేటలో బుధవారం జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శంకరమఠం రోడ్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




### పమిడిపాడు శివారులో
## మహిళ హత్య!

నరసరావుపేట,మహానాడు: పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, పమిడిపాడు శివారులో దారుణం జరిగింది. భార్య త్రివేణి(32)ని కత్తితో పొడిచి భర్త మురళి హత్య చేశాడు. అనంతరం పారిపోతుండగా కారంపూడి మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాల పాలైన మురళీని నరసరావుపేట లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. భర్త మురళి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. వివాహేతర సంబంధమే హత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. త్రివేణి స్వగ్రామం బెల్లంకొండ మండలం వన్నాయపాలెం. వీరికి ఇద్దరు మగా పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరిని ఓటర్లు నమోదు చేయించాలి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మహానాడు: స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన



సమావేశంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరూ తమ ఓట్లు నమోదు చేసుకునేలా నాయకులు పనిచేయాలని సూచించారు.

అన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నాయకుల పూర్తి సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే కోరారు.

### మంగళగిరి వైసీపీ సమన్వయకర్త
# దొంతి రెడ్డితో జోగి రమేష్ భేటీ

● న్యాయపరమైన అంశాలపై లీగల్ సెల్ న్యాయవాదుల చర్చ

మంగళగిరి,మహానాడు:
గుంటూరు జిల్లా మంగళగిరి బైపాస్ రోడ్డులోని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డిని, మాజీ మంత్రి జోగి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు కూడా సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డిని కలిసారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై టిడిపి పార్టీ పెడుతున్న అక్రమ కేసులు గురించి చర్చించారు. పార్టీ నమ్ముకొని ఉన్న కార్యకర్తలకు అన్యాయం జరగదు అన్నారు. వారిపై అక్రమ కేసులు పెట్టిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని. కొన్ని రోజులు ఓపిక పడితే చాలని ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున లీగల్ సెల్ న్యాయవాదులు పార్టీ కార్యకర్తలు, నాయకులు కోసం కోర్టులో పోరాడే వారు ఉన్నారని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.



## ఒకరి పిలుపు శాంతి.. మరొకరి పిలుపు జై జవాన్.. జై కిసాన్!

● టీడీపీ సెంట్రల్ ఆఫీసులో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతులు



మంగళగిరి, మహానాడు: సత్యమే తన మతమై.. ధర్మమే తన సైన్యమై.. అహింస అనే ఆయుధాన్ని చేతపట్టి.. భారతావనికి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛావాయులనందించిన జాతిపిత జయంతి సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో పలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పిం చారు. అలాగే జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశం కోసం దేశ ప్రజలకోసం పాటు పడిన లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

సమస్త ప్రపంచానికి శాంతి సందేశం అందిం చిన మహనీయుడిగా గాంధీజీని కొనియాడారు. భారతదేశానికి స్వతంత్రం కోసం గాంధీ మార్గం అందరికీ ఆదర్శమన్నారు. గాంధీ సిద్ధాంతాలు నేటి మానవాళికి ఎంతో మేలన్నారు. చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు అంటూ ఆయన చెప్పిన సూక్తులు సర్వమానవాళికి హితమన్నారు. ప్రపంచంలో అహింసకు రెక్కలు వస్తోన్నాయని.. యుద్ధాలతో రక్తం ఏరులై పారుతూ ప్రజలు, పిల్లలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

శాంతికాముక దేశమైన భారత్ గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రపంచ శాంతికి, సౌభ్రాతృత్వం కోసం, విశ్వమానవ కళ్యాణం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. గాంధీ మహాత్ముడి ఆదర్శాలతో ఏపీలో అరాచకాలను అరికట్టి ప్రజలకు స్వేచ్ఛావాయులను అందిస్తూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని.. బాపూజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని చంద్రబాబు సాకారం చేస్తున్నారని.. సమాజ హితమే తన అభిమతంగా చంద్రబాబు గాంధీజీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నేతల కొనియాడారు. అలాగే చంద్రబాబు 2012న ప్రజలకోసం పాదయాత్ర చేపట్టి 13 ఏళ్లు అయిన సందర్భంగా నేతలు కేక్ కట్ చేశారు.

ఎమ్మెల్సీ అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మీడియా కో ఆర్డినేటర్ ధారపనేని నరేంద్ర బాబు, నేతలు చప్పిడి రాజశేఖర్, చెన్నుపాటి గాంధీ, కోటేశ్వర రావు, చలపతిరావు, సైలజా, కృష్ణా, కేంద్ర కార్యాలయ రిసెప్షన్ ఇంచార్జ్ హాజీ హషన్ భాష తదితరులు పాల్గొన్నారు.

### ఇది మంచి మద్యం కాదంటున్న బాబు..
### ఈ మూడు నెలలు అవే బ్రాండ్లు
## ఎందుకు అమ్మారు?

- కొత్త మద్యం పాలసీ ప్రజలకు అనర్థం
- ముడుపుల కోసమే ఈ మద్యం పాలసీ
- ప్రైవేటు రంగంలో మద్యం విక్రయాలు సరికాదు
- మళ్లీ సిండికేట్‌లు. దోపిడీలు మొదలవుతాయి
- మద్యం అమ్మకాలపై నియంత్రణ ఉండదు
- లిక్కర్‌మాల్స్ ఆలోచన కూడా సరి కాదు
- మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి స్పష్టీకరణ

తాడేపల్లి,మహానాడు:
రాష్ట్ర ప్రభుత్వం 'గాంధీ జయంతి రోజున తెచ్చిన బ్రాందీ పాలసీ' ప్రజలకు అనర్థమని, కేవలం ముడుపుల కోసమే కొత్త మద్యం పాలసీ ప్రకటించారని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. ప్రైవేటు రంగంలో మద్యం విక్రయాలు ఏ మాత్రం సరికాదన్న ఆమె, దాని వల్ల సిండికేట్‌లు ఏర్పడి, దోపిడీ మొదలవుతుందని చెప్పారు.

మద్యం విక్రయాలు పెంచాలని ఈ ప్రభుత్వం ఎందుకు అనుకుంటున్నదో అర్థం కావడం లేదన్న వరుదు కళ్యాణి, గత విధానాన్ని రద్దు చేయడం వెనక లక్ష్యం ఏమిటని ప్రశ్నించారు.




ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పించిన కూటమి పెద్దలు, ఏవీ నిలుపుకోలేదని.. కానీ ఈ మద్యం పాలసీ వల్ల ఆడవారి పసుపు కుంకుమలకు గ్యారెంటీ లేకుండా పోవడమే కాకుండా, ఇంటింటికీ పృథకాలు కాకుండా, ఇంటింటికీ మద్యం సరఫరా అవుతుందని స్పష్టం చేశారు.

దారుణంగా మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు పట్టించుకోకుండా, రూ.99కే క్వార్టర్ బాటిల్ మద్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. అదేనా ప్రభుత్వ విధానం అని వరుదు కళ్యాణి నిలదీశారు. ఓవైపు అన్ని ఛార్జీలు పెంచుతూ, మరోవైపు మద్యాన్ని తక్కువ ధరకే ఇస్తామని చెప్పడం ఏమిటని దుయ్యబట్టారు.

షాపింగ్ మాల్స్ మాదిరిగా, లిక్కర్ మాల్స్ తీసుకొస్తామనడం దారుణం అన్న వరుదు కళ్యాణి, అదుపు లేని మద్యం విక్రయాల వల్ల, మహిళలకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడున్నది మంచి మద్యం కాదంటున్న చంద్రబాబు, మరి ఈ మూడు నెలలు ఎందుకు అమ్మారు? దీనికి సమాధానం చెప్పగలరా? అని సూటిగా ప్రశ్నించారు.

## విలువలతో కూడిన విద్య అవసరం

● ఎస్పీ సరిత

గుంటూరు, మహానాడు: నేటి విద్యా విధానంలో విలువలతో కూడిన బోధన అవసరమని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.జి.వి. సరిత పేర్కొన్నారు.




ఇక్కడి భాష్యం విద్యాసంస్థల ఆడిటోరియంలో బుధవారం జరిగిన మానవత ఆవిర్భావ దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో మానవత విలువలు, పోటీ తత్వం, సానుకూల దృక్పథాలను చిన్న వయసు నుండే నేర్పాలని కోరారు. 145 కోట్ల జనాభా ఉన్న భారతదేశం అంతర్జాతీయ క్రీడల్లో ఆరు పథకాలు పొందితే, చైనా 96 పథకాలు సాధించిందని, మన యువతను సరైన మార్గంలో నడిపించడంలో విఫలమయ్యామన్నారు.

బాలికలపై లైంగిక వేధింపులు, అకృత్యాలు పెరుగుతున్నాయని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్‌లు పిల్లలను పక్కదారి పట్టిస్తున్నాయని, తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు . మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గత రెండు సంవత్సరాలుగా గుంటూరులో మానవత్వాన్ని నింపే బహుముఖ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నేర పరిశోధన విభాగ డి.యస్.పి. గోలి లక్ష్మయ్య ప్రసంగిస్తూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి రోజున మానవత ఆవిర్భావ దినోత్సవ సభ జరుపుకోవడం హర్షనీయమన్నారు.

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ 60 వేల రూపాయల విలువ చేసే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ మెటీరియల్‌తో కూడిన 200 పుస్తకాలను నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందివ్వడం అభినందనీయమన్నారు.మానవత చైర్మన్ పావులూరి రమేష్, మానవత అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాస రావు, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి వి. నాగేశ్వరరావు, మానవత కోశాధికారి టీ.వి. సాయిరాం, టి. ధనుంజయ రెడ్డి, చావా శివాజీ, బి .ఎన్.మిత్ర, ఉప్పల సాంబశివరావు, ఎన్. సాంబ శివరావు, వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఖాదీ.. గాంధీ చూపిన దారే!

● చేనేత కార్మికులకు అండగా ఉందాం
● ఎంపీ సీఎం రమేష్

విశాఖపట్నం, మహానాడు: ఖాదీ... గాంధీ చూపిన దారేనని అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ అన్నారు. గాంధీ జయంతి, సేవాపక్షోత్సవాలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయ ఆవరణలో బుధవారం ఖాదీ సంతను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎం రమేష్ హాజరయ్యారు. ముందుగా కూటమి నాయ కులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు.



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రముఖుడైన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపు జీవితం, సత్యం, సామరస్యం, సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీ అందిం చిన బాటలో పయనిస్తూ ఆయనని స్మరించుకుందా మని, సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని పేర్కొన్నారు. అదేవిధంగా 11 ఏళ్ల నుండి బీజేపీ కార్యాలయంలో ఖాదీసంత ఘనంగా నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నేతన్నలు, ఖాదీ వర్తకులతో, వివిధ రకాల అమ్మకం స్టాల్స్ వర్తకులతో ముచ్చటించారు.

అనంతరం కార్యాలయంలో భారతదేశ రెండో ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రికి కూడా నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు, ప్రజల కోసం అంకితం చేశారని.... జై జవాన్, జై కిసాన్ నినాదాన్ని లేవనెత్తినమహోన్నత వ్యక్తి సేవలను స్మరించుకోవాలి అని తెలిపారు.

ప్రదర్శనలోని వివిధ రకాల స్టాల్స్ వద్దకు వెళ్లి ఖాదీ వస్త్రాలను విక్రయించారు. కార్యక్రమంలో చోడవరం శాసన సభ్యుడు కెఎస్ఎన్ఎస్ రాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, విశాఖ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, కూటమి నాయకులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి పట్టణంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద మహాత్మా గాంధీ, శాస్త్రికి బీజేపీ నాయకులతో కలిసి నివాళు లర్పించి, అక్కడ ఏర్పాటుచేసిన ఖాదీ వస్త్ర అమ్మకం స్టాల్స్‌ను సందర్శించి, మోడీ జీవిత విశేషాలను చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు.

# జగన్‌ది తుగ్లక్ పాలన!

● చెత్త పన్ను రద్దుపై మంత్రి సవిత హర్షం

అమరావతి, మహానాడు: చెత్త పన్ను రద్దు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ తీసుకున్న తుగ్లక్ నిర్ణయాల్లో చెత్త పన్ను ఒకటన్నారు. పేదల నుంచి కూడా చెత్త పనులు వసూలు చేసిన వ్యక్తి జగన్ అని మంత్రి మండిపడ్డారు. దేశం యావత్తూ అవాక్కయ్యేలా చెత్త పన్ను నిర్ణయం తీసుకున్న జగన్... అన్ని రకాల పన్నులు, ఛార్జీలు పెంచి గడిచిన అయిదేళ్లు ప్రజలను పీల్చిపిప్పి చేశారన్నారు. ఆదాయం సృష్టించుకోవడం చేతగాని జగన్ ... పన్నులు, చార్జీల పెంపుతో కాలం నెట్టుకొచ్చారన్నారు.

చెత్త పన్ను చెల్లించలేమని ప్రజలు తిరగబడితే... అధికారులతో బెదిరింపులకు దిగారని గుర్తు చేశారు. చివరికి పెన్షన్ల చెల్లింపులో కూడా చెత్త పన్ను మినహాయించుకుని లబ్ధిదారులకు నగదు ఇచ్చేవారన్నారు. ఇదే విషయం గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... ఎన్నికల ముందు చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, గాంధీ జయంతి సందర్భంగా చెత్త పన్ను రద్దు చేస్తూ ప్రకటన జారీ చేయడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. చెత్త పన్ను రద్దుతో ప్రజలపై ముఖ్యంగా పేదలపై భారం తప్పుతుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో వెల్లడించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

6

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

## అహింస, శాంతి సమాజం కోసం కృషి చేద్దాం..

● ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** గాంధీ చూపిన అహింస, శాంతి సమాజం కోసం కృషి చేద్దామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకొని గుంటూరులోని పట్టాభిపురం మెయిన్ రోడ్డు, హిమనీ సెంటర్ లలో మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాంధీ బాటలో అందరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని, సత్యం, అహింసకు మించిన ఆయుధాలు లేవంటూ ప్రపంచ శాంతికి బాపూజీ మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. సింహాద్రి కనక చారి, కోవెలమూడి రవీంద్ర, ఈరంటి వర ప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు, మానుకొండా శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ పట్టణం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఘనంగా నివాళులు అర్పించారు.

## బలమైన మార్పులతోనే గాంధీజీ ఆశయాలు సాధించుకోగలం

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** చట్టాల అమలు, శిక్షల విషయంలో బలమైన మార్పులతోనే గాంధీజీ ఆశయలా సాధించుకోగలమని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మారుతున్న కాల



పరిస్థితులకు అనుగుణంగా కఠినంగా ఉన్నప్పుడే మహాత్ముడు కోరుకున్నట్లు నేరాలు లేని సమాజాన్ని సాధించుకోగలమన్నారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వినుకొండ ఉప కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడారు. ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదనే గాంధీజీ కోరుకున్నారని తెలిపారు. ఆయన సిద్ధాంతమైన అహింసావాదంతోనే అంతా ముందుకు వెళ్లాలని సూచించారు. వ్యక్తిగతంగా తానైతే మరీ ముఖ్యంగా అత్యాచారాలు, హత్యాచారాల కేసుల్లో చాలా కఠినంగా శిక్షలు ఉండాలన్నారు. గడిచిన అయిదేళ్ల జగన్ పాలన లో రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెద్దసంఖ్యలో పెరిగాయని, ఆ పరిస్థితులు మార్చాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.



గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు పిలుపుమేరకు 'ప్రాయశ్చిత్త దీక్ష' ముగింపు పాదయాత్రకు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ మద్దతు తెలిపి, కార్యక్రమంలో పాల్గొన్నారు. లడ్డూ వ్యవహారం నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆ దీక్షకు మద్దతుగా గుంటూరులో దీక్ష అనంతరం బుధవారం పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వంగవీటి చైతన్య శర్మ, చిలుమూరు ఫణి శర్మ, పాత గుంటూరు ఫణి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే శాఖ రద్దు చేసిన ఎన్ఓసి అమలుపై నిర్లక్ష్యం!

● పట్టణ ప్రణాళిక అధికారులు, సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు

● నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు, మహానాడు:** గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు రైల్వే శాఖ రద్దు చేసిన ఎన్ఓసి అమలుపై నిర్లక్ష్య వైఖరి కనబరిచిన ప్రణాళిక అధికారులకు, సంబంధిత సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణాలపై వచ్చిన వార్తా కథనాలపై ప్రాథమిక స్థాయిలో సిటి ప్లానర్ నేతృత్వంలో పట్టణ ప్రణాళిక అధికారులు విచారణ చేశారని, ఆ నివేదిక మేరకు తాము కూడా క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించామని తెలిపారు.

ప్రణాళిక అధికారుల నివేదిక ప్రకారం రైల్వే శాఖ 2023 మే 25న తాము జారీ చేసిన ఎన్ఓసి ని రద్దు చేస్తున్నట్టు నగరపాలక సంస్థకు లేఖ పంపిందని పేర్కొన్నారు. ఆ లేఖ అప్పటి సిటీ ప్లానర్ ద్వారా సంబంధిత విభాగ సూపరింటెండెంట్, గుమస్తా ద్వారా టీపీఎస్ కి పంపబడి, అక్కడే ఎటువంటి చర్యలు లేకుండా పెండింగ్లో ఉంచారన్నారు. ఆ లేఖపై స్పందించని అధికారుల అలసత్వంపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు, కమిషనర్కు సిఫార్స్ చేయని కారణంగా నాటి విభాగ సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అలాగే గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు 2015 నుండి ఇచ్చిన అనుమతులు, నిర్మాణ పర్యవేక్షణ లోపంపై నాటి పట్టణ ప్రణాళిక అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.

# అవ్వతాతలకు పెద్దకొడుకుగా చంద్రన్న

● రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,మహానాడు:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే 1వ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ జరుగుతుంది. చంద్రన్నే మా పెద్ద కొడుకు అంటూ అవ్వాతాతలు ఆనంద సాగరంలో తెలియాడుతున్నారు. అదే విధంగా రేషన్ సరుకుల్లో గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ దుకాణల్లో కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేసేవారు.

అది కూడా రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్నారు. కానీ నేడు రేషన్ దుకాణల్లో బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, నూనె మొదలైనవి అందజేయడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు పేదల కడుపు నింపితే.. జగన్ పెద్దల కడుపు నింపారు.

అవినీతి బంకతో అంటుకుపోయిన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వద్ద నుంచి ప్రజలను కాపాడేందుకు వస్తున్నా మీకోసం అంటూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాదయాత్ర మొదలుపెట్టారు. 'వస్తున్న మీకోసం' పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది. ఈ పాదయాత్ర అనంతపురం జిల్లా హిందూపురంలో ప్రారంభమై 208 రోజుల పాటు 1,253 గ్రామాలు, 162 మండలాలను కలుపుకొని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగింది.

63 ఏళ్ల వయ్యస్సులో చంద్రబాబు మొత్తం 2,817 కి.మీ నడిచి సరికొత్త చరిత్రను లిఖించారు. ఎన్ని కష్టాలు వచ్చినా విరమించ కుండా ముందుకు సాగారు. ప్రజల కష్టాలు తెలుసుకుని చలించి పోయారు. రైతుల బాధలు తెలుసుకుని వారికి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఎండలను, జోరు వర్షాలను సైతం లెక్క చేయకుండా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు.

చంద్రబాబు నాయుడు చేపట్టిన పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. పాదయాత్రలో పేదల రెక్కల డొక్కల కష్టం తెలుసుకున్న చంద్రబాబు వారి కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను సైతం ప్రారంభించారు. చంద్రన్న దార్శనికతతో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుంది. గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగిలో గాడిలో పెడుతున్నారు.








# పరిశుభ్రత... ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది!

● కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:**

పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది వేయ వచ్చని, స్వాతంత్ర్యం కంటే స్వచ్ఛతకే గాంధీ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన స్వచ్ఛతా హీ సేవా ముంగిపు కార్యక్రమంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. స్వాతంత్ర్యం, సమానత్వం, అహింస కోసం గాంధీజీ నిరంతరం కృషి చేశారన్నారు. పరిసరాల పరిశుభ్రతలో కీలక భూమిక పోషించే పారిశుద్ధ్య కార్మికుల ఆత్మభిమానం పెంపొందించేలా వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామన్నారు.

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ గాంధీ నుంచి స్ఫూర్తి పొందే అంశాలలో స్వచ్ఛత ప్రధానమైనదని, ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి గాంధీ జన్మదినం రోజు అక్టోబరు 2 స్వచ్ఛ భారత్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. నగరపాలక సంస్థ




కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛ గుంటూరు సాధనకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామన్నారు.

ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ కంటి రెప్పాల కాపాడుతున్న కార్మికులకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు చెప్పుకోవాల్సిన అవసరం ఉందని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ స్వచ్ఛత స్ఫూర్తితో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛ గుంటూరు సహకారానికి కృషి చేస్తామన్నరు.

ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ (హెచ్ ఆర్) వీరా స్వామి, డిప్యూటీ మేయర్ సజీలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాసు, డి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, సీపీ రాంబాబు, ఎస్ఈ శ్యాం సుందర్, ఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఐటీసీ బంగారు భవిష్యత్ నుండి గౌరీ నాయుడు, నారాయాణ, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.







# స్వచ్ఛత మనందరి బాధ్యత

● పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

● మరిన్ని సౌకర్యాల కల్పనకు మున్సిపల్ మంత్రితో చర్చిస్తాం

● 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

'పారిశుద్ధ్యం అంటే వీధులు శుభ్రపరచడం మాత్రమే కాదు. పారిశుద్ధ్య కార్మికుల ఆత్మగౌరవం నిలబెట్టడం మా బాధ్యత. కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిర్లో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవ–



2024 కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. జీవీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు సభా అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో పెమ్మసాని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో స్వచ్ఛత – సుభ్రతపై అవగాహన కల్పించేలా స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

నేడు స్వాతంత్ర్యం, సమానత్వం, అహింస కోసం పోరాడిన ఒక మహా పురుషుని జన్మదినం. ఆ రోజుల్లో గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కన్నా ముఖ్యమైనది పారిశుద్ధ్యమన్నారు. కార్మికుల ఆత్మ అభిమానాన్ని కూడా కాపాడాలి. ఏ కార్యక్రమమైనా సరే కార్మికులు వెళ్లి శుభ్రం చేసిన తర్వాతే ప్రారంభమవుతుంది. మేం నిత్యం నియోజకవర్గంలో తిరిగినప్పుడు సైడ్ కాలువలను చూస్తే కార్మికుల కష్టం కనిపిస్తుంటుంది. కరోనా సమయంలో మీరు చేసిన కృషి, త్యాగం ఎప్పటికీ మరువలేనిది. మా అందరి తరపున ఈ క్షణం మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శానిటేషన్ అనేది ఒక రోజులో జరిగేది కాదు. ఈ పారిశుద్ధ్య పనుల్లో ఎన్నో సాధక బాధకాలు ఉంటాయి. ఈ కార్మికులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకు వెళుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అందరికీ ధన్యవాదాలు. 10 లక్షల మంది ఉన్న గుంటూరు జనాభా కు 2,000 మంది కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తే సరిపోదు. చెత్తను రోడ్లపై వేయకుండా డంపర్ బిన్లను పూర్తిగా వాడుతూ, నిర్లక్ష్యం వీడి పని చేసిన నాడే గుంటూరును గ్రీన్ సిటీగా చేయగలుగుతాం. అప్పుడే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలుగుతాం.

ప్రస్తుతం మూడు నెలల్లో అధికారుల బదిలీలు, వరదలు వంటి సమస్యలతో సమయం వృధా అయ్యింది. ఇకనుంచి గుంటూరు నగరాభివృద్ధిపై దృష్టి పెట్టి ముందుకు వెళ్తాం.

నేను డిగ్రీ కళాశాలకు వెళ్ళినప్పుడు కొందరు కార్మికులు తమ సమస్యలను వివరించారు. చెత్త సేకరించి వేసేందుకు డంపర్ బిన్లు లేవని తెలిపారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

'చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు.' అని మహాత్మాగాంధీ అన్నారు. అదేవిధంగా 'మంచిని చూడాలి, మంచిని గుర్తించాలి, మంచిని ప్రోత్సహించాలి.' అనే మూడు అంశాలు కూడా అనుసరించిన నాడే సమాజం ముందుకు వెళుతుంది. పారిశుద్ధ్య కార్మికులు, ఎప్పుడైనా, ఏ సమస్య వచ్చినా మా పార్టీ ఆఫీసుకు రండి. మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెమ్మసానితో పాటు ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్ళా మాధవి, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీలా, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అభిప్రాయాలు

### ఫీజులు కూడా కట్టుకునే పరిస్థితిలో లేం

– మా పిల్లలకు స్కూల్ ఫీజులు కూడా కట్టుకునే పరిస్థితిలో లేం. పిల్లలను కాలేజీల్లో చేర్పించడానికి ఉద్యోగాలు కల్పించేందుకు సహకరించండి. మాకు వచ్చే జీతాలతో ఇంటి అద్దెలు ఇంటి పోషనే సరిపోతుంది ఏదైనా అవసరం అయితే అప్పులు తెచ్చి వడ్డీలు కట్టుకోవడంతోనే జీవితం సరిపోతుంది. మాకు ఉండే అవకాశాలను గుర్తించి లోన్లు ఇప్పించాలని కోరుతున్నాం. సాంకేతిక సమస్యలను కారణంగా చెబుతూ మాకు అందాల్సిన పి ఎఫ్ లు అందడం లేదు.

*- శ్రీధర్, పారిశుద్ధ్య కార్మికుడు.*

### చిన్న సమస్యలు పరిష్కరించండి

చెత్త డబ్బాలు లేవు. డంప్ చెత్తను సేకరిస్తే ఎక్కడ వేయాలో తెలియడం లేదు. చిన్న చిన్న ట్రాలీలు ఇచ్చారు. వాటిని తోసుకొని తిరగాల్సి వస్తుంది. మాకున్న ఈ చిన్న సమస్యలను పట్టించుకునే వాళ్ళు లేరు.

*- బండి దుర్గమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు.*

### ట్రాలీలను మా డబ్బులతో బాగు చేయించుకోమంటున్నారు..

చెత్త డబ్బాలు, ట్రాలీలు పనిచేయడం లేదని చెబుతుంటే మా డబ్బులతో బాగు చేయించుకోమని అధికారులు అంటున్నారు. మాకు వచ్చే జీతాలతో ఇవన్నీ బాగు చేయించుకునే స్తోమత మాకు ఉందా సార్. మహిళలమై ఉండి చిన్న సమస్యలను అందరి ముందు చెప్పుకోలేకపోతున్నాం. ఈఎస్ఐ ఆసుపత్రులకు వెళ్ళినా సరిగా పట్టించుకోవడం లేదు.

*- రూతు, పారిశుద్ధ్య కార్మికురాలు*

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

7

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

# జోగి రమేష్ బంధువులమంటూ

# జేసీబీ స్వాధీనం

- **ఉద్యోగం పేరుతో మోసం... విచారించి న్యాయం చేయండి**
- **మంత్రి నారా లోకేష్ 39వ రోజు 'ప్రజాదర్బార్'లో ప్రజల విన్నపాలు**
- **అధైర్యపడొద్దు, అండగా ఉంటామంటూ మంత్రి భరోసా**









**అమరావతి, మహానాడు:**

ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. 'ప్రజా దర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ 39వ రోజు 'ప్రజాదర్బార్' కు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

- దీర్ఘకాలికవ్యాధితో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ అందించి ఆదుకోవాలని తాడేపల్లి మహానాడుకు చెందిన జి.రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
- రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండుకాళ్లూ పోగొట్టుకున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన వలవీటి ఉష కోరారు.
- చేనేత కార్మికుడినైన తాను మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నానని, అయితే ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన ఎమ్.వీరాంజనేయులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. మగ్గం కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం రూ.25వేల సాయం అందించిందని, అయితే తనది స్టాండ్ మగ్గం కావడంతో పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విచారించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- ఉద్యోగం పేరుతో లక్ష వసూలు చేసి మోసం చేసిన కురగంటి జాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్ బాబు ఫిర్యాదు చేశారు. నగదు తిరిగి చెల్లించకపోగా భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

- మాజీ మంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దె ప్రాతిపదికన తాను ఇచ్చిన జేసీబీని వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు అద్దె కూడా ఎగ్గొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లికి చెందిన తలారి రంగారావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ పాలనలో టాటా హిటాచీ ఎక్స్ కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, ఎంపీటీసీ వేములకొండ సాంబశివరావుకు అద్దెకు ఇచ్చాను. కొంతకాలం బాగానే అద్దె చెల్లించిన వారు.. అనంతరం అప్పటి మంత్రి జోగి రమేష్ బంధువులమంటూ బెదిరించడంతో పాటు కులం పేరుతో ధూషించి ఎక్స్ కవేటర్ ను మా నుంచి బలవంతంగా గుంజుకున్నారు. వీరి దురాగతాలు భరించలేక ప్రాణభయంతో ఇల్లు వదిలి పోరిపోయాం. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- మంగళగిరి బైపాస్ వద్ద తాను కొనుగోలు చేసిన 380 చదరపు గజాల స్థలాన్ని నకిలీ దస్తావేజులు సృష్టించి స్థానికంగా ఉండే మాజీ కౌన్సిలర్ పి.శివ శంకర్, పోకూరి కమలాకర్, కలకోటి వంశీ కబ్జా చేశారని గుంటూరు భారత్ పేటకు చెందిన ఎమ్. వెంకట వీరాజి మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులకు ఫిర్యాదుచేసినా ఎలాంటి ఫలితం లేదని వాపోయారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- రాష్ట్రంలోని అగరు కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు తమ కులాన్ని బీసీ–డి నుంచి బీసీ–బికి మార్చాలని ఉత్తరాంధ్ర అగరు కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మూడు జిల్లాల్లో అగరు కులస్థులు ఉన్నారని, దశాబ్దాలుగా ఎన్నోవిధాల వెనుకబడిన తమకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.
- క్యానర్స్ వ్యాధితో బాధపడుతున్న తనకు వైద్యం సాయం అందించి ఆదుకోవాలని గుంటూరు అహ్మద్ నగర్‌కు చెందిన షేక్ షబీరా విజ్ఞప్తి చేశారు.
- వైసీపీ పాలనలో నిలిపేసిన దివ్యాంగ పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించాలని నంద్యాల జిల్లా శ్రీశైలానికి చెందిన డి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. వినతులు, ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.













































జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
8
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||





## వరద బాధితులకు దాతల ఆపన్న హస్తం

**అమరావతి, మహానాడు:** వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తూనే ఉన్నారు. అనంతపురం ఎంఎల్‌ఏ దగ్గుబాటి ప్రసాద్, ఆయన అనుచరులు రూ.11,28,100 ల చెక్కును మంత్రి లోకేష్‌కు అందించారు. అదేవిధంగా మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ. 50,116, మంగళగిరికి చెందిన ప్రముఖులు అందే హరికుమారి రూ. 2లక్షలు, దామర్ల రామారావు రూ.1,01,116 అందజేశారు. దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.





## ‘వస్తున్నా మీకోసం’కు 12 ఏళ్లు!

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు

**మంగళగిరి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 63 ఏళ్ల వయస్సులో 2012 అక్టోబర్ 2న అనంత పురం జిల్లా, హిందూపురం నుండి ప్రారంభించిన “వస్తున్నా..మీకోసం” పాదయాత్ర చేపట్టి 12 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలు బుధవారం వేడుక నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 12 కేజీల కేకును పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు కట్ చేశారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ..2012లో అరాచక పాలనతో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు బాసటగా నిలిచేందుకు 63ఏళ్ల వయస్సులో చంద్రబాబు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వస్తున్నా మీకోసం అనే పాదయాత్ర కార్యక్రమం.

కాంగ్రెస్ పాలకుల దుర్మార్గాలతో, కుప్పకూలిన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు, రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు, ప్రజాపాలనను స్థాపించాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు సుదీర్ఘమైన 2,817 కిలోమీటర్ల పాదయాత్రను 208 రోజులు నిర్వహించారు. వస్తున్నా మీకోసం పాదయాత్రతో రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేసి, దుర్మార్గపు పాలనకు స్వస్తి చెప్పారు. చంద్రబాబు కష్టానికి ఫలితంగా 2014లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చింది. అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి వర్ధిల్లింది.

మరోసారి 2024 ఎన్నికల ముందు ఉన్న రాక్షస పాలనను సైతం చంద్రబాబు నిరంతర కృషి వల్ల ప్రజాపాలనను నేడు స్థాపించగలిగాం.



 చంద్రబాబు చేసిన పాదయాత్రను రాష్ట్ర ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారు అన్నారు. భగవంతుడు చంద్రబాబుకు నూరేళ్లు వర్ధిల్లేలా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ 208 రోజులు పాటు చంద్రబాబు అలుపెరుగని యోధుడిలా మీకోసం పాదయాత్ర నిర్వహించడం ఓ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయిందని తెలిపారు. 1,253 గ్రామాలు, 162 మండలాలు, 16 అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ సాగిన వస్తున్నా..మీకోసం పాదయాత్రను రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, పార్టీ నాయకులు రెడ్డివారి గురువారెడ్డి, పరుచూరి కృష్ణ, చెన్నుపాటి గాంధీ, హసన్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు ఆద్యుడు ఎన్టీఆర్

- కె.ఎస్. రామారావు

**హైదరాబాద్, మహానాడు:** ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్ ఈ రోజు దేశంలోనే ప్రతిష్ఠాత్మకంగా ఉన్నదంటే అందుకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని అధ్యక్షుడు కె. ఎస్. రామారావు తెలిపారు. 2024 – 25 సంవత్సరాలకు ఎఫ్. ఎన్. సి. సి అధ్యక్షుడిగా ఎన్నికైన కె. ఎస్. రామారావు ను ఎన్. టి. ఆర్. శత జయంతి కమిటీ సత్కరించింది. ఈ సందర్భంగా కె. ఎస్. రామారావు మాట్లాడుతూ.. 1995లో ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డి. వి. ఎస్. రాజు ద్వారా మద్రాస్ లో స్థిరపడిన మా అందరినీ ఆహ్వానించారు. మద్రాసు నుంచి మా అందరినీ హైదరాబాద్ కు తరలి రమ్మన్నారు. అప్పుడు ఫిలిమ్ నగర్ లో మా అందరికీ ఒకే సమావేశమందిరం కావాలని అడిగాం.. వారు వెంటనే ఫిలిమ్ నగర్ లో స్థలం చూసుకోమ్మన్నారు.

మేం ఇప్పుడున్న కొండను ఎంపిక చేసుకొని చెప్పాం, వారు వెంటనే అధికారులను పిలిపించి ఫైల్ సిద్ధం చేయమన్నారు. అయితే ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. రామారావు స్థలం ఇస్తామని చెప్పిన సంగతి బాబు తో చెప్పగానే మరో మాట లేకుండా ఈ స్థలాన్ని కల్చరల్ సెంటర్ కు కేటాయించారు. చంద్ర బాబు శంకుస్థాపన చేసి ప్రారంభించారని కె. ఎస్. రామారావు తెలిపారు. ఎన్. టి. ఆర్. సెంటినరీ కమిటీ చైర్మన్ టి. డి. జనార్ధన్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా రంగంలో కె. ఎస్. రామారావు అంటే ఒక బ్రాండ్, ఆయన హయాంలో ఫిలిమ్ నగర్ కల్చరల్ సెంటర్ బహుముఖాలుగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నా అన్నారు. ఎన్. టి. రామారావు హీరోగా నటించిన ‘విచిత్ర కుటుంబం’ సినిమా ద్వారా 1969లో అసిస్టెంట్ దర్శకుడుగా కె. ఎస్. రామారావు సినిమా రంగంలోకి ప్రవేశించారని భగీరథ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్. టి. ఆర్. కమిటీ సభ్యులు, రవి శంకర్, మధుసూదన రాజు, రాంబాబు పర్వతనేని, శ్రీపతి సతీష్ పాల్గొన్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

- ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న హోం మంత్రి
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు
- ‘ఫ్రెండ్లీ పోలీసింగ్’ మా ప్రభుత్వ లక్ష్యం..
- వరదల సమయంలో భద్రత బలగాల కృషి అనిర్వచనీయం
- సీఎం నారా చంద్రబాబు నాయుడుగారి పాదయాత్రకు 12 ఏళ్లు
- హోం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, మహానాడు:** దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగని విధంగా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విజయవాడ కనకదుర్గమ్మను ఆమె బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం, ఇంద్రకీలాద్రి చుట్టూ అమ్మవారి భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను హోం మంత్రి పరిశీలించారు. చిన్నారులు తల్లులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గతంలో లాగా ప్రజలపట్ల అమర్యాదగా ప్రవర్తించే ఘటనలకు ఆస్కారమివ్వబోమన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేని విధంగా ప్రోటోకాల్ దర్శనాలకు ప్రత్యేక సమయాలను కేటాయించినట్లు తెలిపారు. విజయవాడ వరదల సమయంలో భద్రత బలగాలు మానవత్వంతో స్పందించి సామాన్య ప్రజలను రక్షించిన తీరును హోంమంత్రి అనిత ప్రశంసించారు.

అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో 6 వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. పటిష్ఠ బందోబస్తుతో భద్రతను పర్యవేక్షించడం కోసం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ కమాండ్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. కనకదుర్గమ్మ దర్శనం కోసం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సామాన్య భక్తుల రక్షణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా 500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకుని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల రక్షణ వలయం ఇంద్రకీలాద్రి చుట్టూ ఏర్పాటు చేసినట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

### అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. కాల్ మనీ వ్యాపారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్ళతో వేధిస్తే క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. వసూళ్ల పేరుతో అమాయక ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ నేపథ్యంలో ఏలూరు ఎస్పీతో హోంమంత్రి అనిత మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వడ్డీ వ్యాపారాలపై సీరియస్‌గా చర్యలు తీసుకుంటామన్నారు.

### సీఎం పాదయాత్రకు 12 ఏళ్లు పూర్తి

ఏపీ ప్రజల భవితను మార్చడం కోసం 2012లో గాంధీ జయంతి రోజున నేటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ‘వస్తున్నా మీ కోసం’పేరుతో నాడు విపక్షనేతగా పాదయాత్ర ప్రారంభించి సరిగ్గా నేటికి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాలు, 86 నియోజక వర్గాలు, 28 పట్టణాలు, 5 నగరాలు, 162 మండలాలు, 1253 గ్రామాలలో మొత్తం 2,817 కిలోమీటర్లు ఎండనకా, వాననకా 63 ఏళ్ల వయసులో అవిశ్రాంతంగా నడిచిన తీరును గుర్తు చేసుకున్నారు. చంద్రబాబు 208 రోజులు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను మేనిఫెస్టోలో హామీలుగా ప్రకటించి నెరవేర్చడం ఆయన అనుభవానికి, అంకితభావానికి నిదర్శనమని ఆమె ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## గుడ్ షార్ట్ ఫిల్మ్... Tomorrow Will Not Take Care of Itself



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:** పర్యావరణ పరిరక్షణ గొప్పతనాన్ని చాటుతూ, సామాజిక స్పృహతో కూడిన Tomorrow Will Not Take Care of Itself అనే సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ ను భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఏమన్నారంటే... తెలుగు సినిమా రంగానికి సంబంధించిన ప్రముఖ డైరెక్టర్ కోన వెంకట్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి రావడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. మంచి సినిమాలతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి. అదుర్స్, దూకుడు, ఢీ, వెంకీ వంటి అనేక హిట్ సినిమాలకు వారు పని చేసి... ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. పర్యావరణ పరిరక్షణ గొప్పతనాన్ని చాటుతూ, సామాజిక స్పృహతో హైదరాబాద్ విద్యార్థిని స్ఫూర్తి థియా వేదుల Tomorrow Will Not Take Care of Itself అనే సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ రూపొందించారు. చిన్న వయస్సులోనే మంచి సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ తీసిన స్ఫూర్తి పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే కలిగే దుష్పరిమాణాలను షార్ట్ ఫిల్మ్ ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు.



## బుర్రిపాలెం యువకుని దారుణ హత్య!

**తెనాలి, మహానాడు:** తెనాలి మండలం బుర్రిపాలెంలో కోటేశ్వరరావు అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ వ్యక్తి సినీ సెలబ్రిటీలు, వీఐపీల వద్ద బౌన్సర్‌గా, పోలీసుల వద్ద ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేశాడని స్థానికులు చెప్పారు. వృత్తిరీత్యా హైదరాబాద్‌లోనే ఉంటున్న కోటేశ్వరరరావు.
15 రోజులక్రితమే సొంతూరు బుర్రిపాలెంకు వచ్చాడని, ఇంతలోనే ఇలా హత్యకు గురయ్యాడని అంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 4 నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత!

- చంద్రబాబు మోసాలతో ప్రజల్లో వెల్లువెత్తుతున్న ఆగ్రహం
- పరిపాలన కుప్పకూల్చి, దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు
- వీళ్ల పనులకు దేవుడూ మొట్టికాయలు వేస్తున్నాడు
- మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**తాడేపల్లి, మహానాడు:** ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైంది. సూపర్ సిక్స్ లేదు. సూపర్ సెవన్ లేదు. అబద్ధాలు మోసం కింద మారి అవి ప్రజల కోపంగా మారుతున్నాయి. అందుకే ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత చూస్తున్నాం. అన్ని విషయాల్లోనూ ఈ ప్రభుత్వం కుప్పకూలింది. స్కూళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా అన్నీ పోయాయి. మూడు నెలల్లో లక్షన్నర ఫించన్లు తగ్గించారు. జన్మభూమి కమిటీలు వచ్చాయి. చదువులు లేవు, వ్యవసాయానికి పెట్టుబడి సాయం, ఆర్బీకేలు, ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్ పోయాయి. ప్రభుత్వంలో రోల్ మోడల్‌లో నిల బడాల్సిన వ్యవసాయం, చదువులు, వైద్యం.. ఈ మూడు రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా తిరోగమనంలో ఉందని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విమర్శించారు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం సమావేశమయ్యారు. జగన్ ఏమన్నారంటే...

### డైవర్షన్ పాలిటిక్స్

ఇష్టం వచ్చినట్లు దొంగ కేసులు పెట్టి రెడ్ బుక్ పరిపాలన చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ లేదు. డోర్ డెలివరీ గాలికెగిరిపోయింది. పారదర్శకత లేదు. చివరికి విజయవాడలో వరద నష్టాన్ని కూడా అంచనా వేయలేని దుస్థితిలో ఉన్నారు. ప్రజలు కలెక్టర్ ఆఫీస్‌ను చుట్టుముడుతున్నారు. వాళ్లకు నచ్చిన కొందరికే పరిహారం ఇస్తున్నారు. నాలుగు నెలలకే ప్రభుత్వం మీద వ్యతిరేకత తారాస్థాయికి వెళ్లడంతో, ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. తిరుపతి లడ్డూ అని ఒకసారి, డిక్లరేషన్ అని మరోసారి డైవర్షన్ చేస్తున్నారు.

### దేవుడికే కోపం తెప్పిస్తున్నారు..

వీళ్లు చేసే పనులకు దేవుడు కూడా కోపం వచ్చి అనూహ్య రీతిలో మొట్టికాయలు వేస్తున్నారు. అది కూడా దేవుని దయే. టీటీడీకి తెలుగుదేశం ప్రభుత్వంలోనే అపాయింట్ అయిన ఐఏఎస్ ఆఫీసరే ఈఓగా ఉన్నారు. వాళ్ల ఈఓ చెప్పిన మాటలు.. చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు వేరుగా ఉన్నాయి. చంద్రబాబు చెప్పిన మాటలు అబద్ధాలు అని తేలిపోయింది. నోటీసులు ఇవ్వలేదంటారు. అడ్డుకోలేదంటారు. ఇవిగో నోటీసులు అంటే మాట్లాడరు. ప్రభుత్వం వాళ్లు చేస్తున్న పనులతో దేవుడికి కూడా కోపం తెప్పిస్తున్నారు. చాలా అధ్వాన్నమైన పాలన చేస్తున్నారు.

### ఏదైనా సాధించగలం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన దాదాపు 24 అనుబంధ విభాగాలను యాక్టివేట్ చేస్తున్నాం. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ పోషించే పాత్ర చాలా కీలకమైనది. కారణం పార్టీకి కాళ్లు, చేతులు ఈ ఫ్రంటల్ ఆర్గనైజేషన్సే.. ఇవి ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలంగా పోరాడగలదు. పరిగెత్తగలదు. పార్టీని పటిష్ఠ పరిచేందుకు శ్రీకారం చుడుతున్నాం. పదిహేను సంవత్సరాలుగా పార్టీ బలంగా ఉంది. మరింత ఆర్గనైజ్డ్‌గా పని చేయాలి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీకి అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు. వీరిని ఆర్గనైజ్డ్‌గా అనుబంధ విభాగాల్లోకి తీసుకుని వస్తే.. అప్పుడు ఏదైనా సాధించగలుగుతాం.

మనం చేసే కార్యక్రమాన్ని పద్ధతిగా తీసుకుని రావడంతో పాటు, గ్రామం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏ పిలుపునిచ్చినా మొత్తం కేడర్ కదులుతుంది. ఎప్పుడైతే కేడర్ కదులుతుందో అప్పుడే కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడగలుగుతాం. పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటనే ఈ పోరాటం చేయగలుగుతాం. మనం పిలుపునిస్తే.. ప్రతి గ్రామంలోనూ కార్యక్రమం జరగాలి. అప్పుడే మనం ఆర్గనైజ్డ్‌గా పని చేస్తున్నట్లు అవుతుంది.

### అందరినీ కలుపుకుపోవాలి

పార్టీ ఒక పిలుపు ఇస్తే అది గ్రామస్థాయి వరకు మెసేజ్ పోవాలి. ప్రతిపక్షంగా ప్రతి అంశంలోనూ గ్రామస్థాయి నుంచి పోరాటం చేయాలి. అలాంటి వ్యవస్థను క్రియేట్ చేయాలి. ప్రతి కార్యకర్తను, అభిమానిని ఈ నిర్మాణంలోకి తీసుకుని రావాలి. ఇందులో భాగంగా మిమ్నల్ని రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమించాం. తర్వాత జిల్లా అధ్యక్షుల నియామకం కూడా పూర్తైంది. ఇప్పుడు మీరు ఆయా జిల్లాల్లో అధ్యక్షులతో మమేకం కావాలి. ప్రతి జిల్లాలోనూ అనుబంధ విభాగాలకు సంబంధించి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వరకు నియమించాలి. ముందుగా బలమైన జిల్లా అధ్యక్షుడిని నియమించాలి. ఆ తర్వాత నియోజకవర్గం, మండలాల ద్వారా ప్రతి గ్రామంపై దృష్టి పెట్టాలి.

జిల్లాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు పిలుపునిస్తే ఆ జిల్లా అంతా కదలాలి. రాష్ట్రస్థాయి నుంచి పిలుపునిస్తే.. గ్రామ స్థాయి నుంచి కదలిక రావాలి. అన్ని కోణాల నుంచి ఆలోచన చేసి మిమ్మల్ని ఎంపిక చేశాం. గతంలో ఎప్పుడూ లేనంత ధ్యాస పెడుతున్నాం. గ్రామస్థాయి నుంచి తొలిసారిగా ఇంత ధ్యాస పెట్టి ఆర్గనైజ్డ్‌గా ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ.. వేగంగా అడగులు వేస్తున్నాం. మీరు చాలా క్రియాశీలకంగా వ్యవహరించాలి. ప్రతి ఒక్కరూ జిల్లాలో తిరగాలి. పర్యవేక్షణ చేయాలి. ఏం జరుగుతుందో చూడాలి. అందుకే ఇందులో అనుభవం ఉన్నవాళ్లను నియమించాం.

### సమన్వయంతో సమష్టి కృషి

జిల్లా అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎలా సమ్వయంతో పనిచేయాలి. సంయుక్తంగా పార్టీని ఎలా గ్రామస్థాయికి తీసుకుని పోవాలి అన్నదానిపై ఒక వర్క్ షాప్ కూడా ఉంటుంది. ఇందులో గ్రామస్థాయికి పార్టీని ఎలా తీసుకుని పోవాలన్న దానిపై అవగాహన కల్పిస్తారు. అందులో ప్రస్తుతం ఉన్న 24 విభాగాల్లో కొన్ని గ్రామస్థాయి వరకు విస్తరించాల్సిన విభాగాలు ఉంటాయి. వాటికి గ్రామస్థాయి వరకు ప్రతినిధులు.. యువత, మహిళా, రైతు ఇలా అన్ని విభాగాల్లో ఉండాలి. ఈ కార్యక్రమాన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు కలిసి చేయాలి. జిల్లా అధ్యక్షుడితో అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంత విస్తృతంగా మమేకమై తిరగగలిగతే.. అంత లోతుగా గ్రామస్థాయి వరకు పార్టీ విస్తరిస్తుంది. అలాగే పార్టీకి కూడా అంత మేలు జరుగుతుంది. నేను కూడా అయా విభాగాలతో మాట్లాడే పరిస్థితి ఉంటుంది.



### ‘జగన్’ మీ అందరి ప్రతినిధి మాత్రమే..

మీమీద నమ్మకంతో పెట్టిన ఈ బాధ్యతను మీరు అంతే బాధ్యతగా నెరవేరిస్తే.. మీక్కూడా మంచి జరుగుతుంది. పార్టీ మీ సేవలను గుర్తిస్తుంది. పార్టీ అనుబంధ విభాగాలతో పాటు, జిల్లా అధ్యక్షులు సహా పార్టీలో ఎవరైతే కష్టపడి పని చేస్తారో, వారికే ప్రాధాన్యత ఉంటుంది.

పార్టీ మనది, మనందరిది అన్న విషయాన్ని గుర్తుంచుకోండి. అందరం కలిసికట్టుగా పార్టీని నిర్మించుకున్నాం. జగన్‌మోహన్‌రెడ్డి మీ అందరి ప్రతినిధి మాత్రమే. పార్టీ కోసం కష్టపడే వారికి, ఆ ప్రక్రియలో నష్టపోయిన వారికి పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. వారికే ప్రథమ ప్రాధాన్యత కూడా ఉంటుంది.

### క్షేత్రస్థాయి నుంచి బలోపేతం

పార్టీ అనుబంధ విభాగాల నిర్మాణం మూడు, నాలుగు నెలల్లో పూర్తి కావాలి. ఆ తర్వాత బూత్ కమిటీల ఏర్పాటు కూడా పూర్తి కావాలి. పార్టీ నిర్మాణంలో ఉన్న వారందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలి. వారందరినీ పార్టీలో భాగస్వామ్యం చేయాలి. ఈ ప్రక్రియ పటిష్ఠంగా అమలు చేయాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దేశంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నిర్మించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. క్షేత్రస్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేస్తాం. పార్టీకి కోట్లాది మంది అభిమానులు, లక్షల సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు. వారంతా పార్టీని నమ్ముకుని ఉన్నారు. వాళ్లందరికీ పార్టీ వ్యవస్థలోకి తీసుకుని రావాలి.

అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎలా పని చేయాలి. అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ జిల్లా అధ్యక్షులు.. ఇద్దరూ ఎలా పార్టీ కార్యక్రమాల్లో సమన్వయం చేసుకోవాన్న దానిపై త్వరలోనే వర్క్ షాప్ నిర్వహిస్తాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
9
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||









# మచిలీపట్నంలో
# సీఎం బాబు దృశ్యాలు



































జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి





శనివారం జరిగే ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల లోని మూసి నది పరివాహక ప్రాంత రైతుల సమావేశం కోసం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ ను పరిశీలించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి.



తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన శ్రీమతి బాలలక్ష్మి బుధవారం ఉదయం మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.




న్యూజిలాండ్ బతుకమ్మ వేడుకల్లో
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షలు విరాళం అందజేసిన CMR టెక్స్టైల్స్ & జ్యువెలర్స్ ప్రయివేట్ లిమిటెడ్.. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని కలిసి చెక్ ను అందజేసిన CMR యాజమాన్యం..



స్విట్జర్లాండ్: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా యూరోప్‌లోని అత్యధిక ఎత్తైన ప్రాంతం ఆల్ప్స్ పర్వతాలలోని జంగ్ ఫ్రాజోచ్ వద్ద గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



టోక్యోలో బుల్లెట్ ట్రయిన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్

# పీవీ సునీల్ కుమార్ క్రిస్టియన్

- ఎన్ని ట్రిక్కులు వేసిన... ఆధారాలతో అడ్డంగా దొరికారు
- తప్పుడు వాంగ్మూలం ఇవ్వాల్సిందే నన్న శీర్షికతో సాక్షి దినపత్రికలో పచ్చి అబద్ధపు కథనం
- గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకుంటున్న సాక్షి దినపత్రిక యాజమాన్యం
- లాకప్‌లో నన్ను చిత్రహింసలకు గురి చేసిన కేసులో A3 నిందితుడిగా సాక్షి దినపత్రిక యజమాని
- లాకప్‌లో నన్ను చితకొట్టే క్రతువు పూర్తి చేసిన పీవీ సునీల్ కుమార్... ప్యాలెస్ లో ఉన్న రుత్వికుడికి వీక్షించే అవకాశం కల్పించాడు
- గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ ప్రభావతిపై ఒత్తిడి చేసి నివేదిక తారుమారు చేసిన పీవీ సునీల్ కుమార్
- ఈ కేసులో ఏ పోలీసు స్టేట్మెంట్ ఇవ్వలేదని పీవీ సునీల్ కుమార్ ఎలా చెబుతాడు?... ఇవ్వలేదని అతనికెలా తెలుసు?
- విజయ్ పాల్ ను పీవీ సునీల్ కుమార్ దాచి పెట్టాడని అందరూ అంటున్నారు
- కస్టోడియల్ టార్చర్ కేసులో A1 నిందితుడు ఇంత బరితెగించి మాట్లాడుతున్నా ప్రభుత్వం చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటోంది?
- తక్షణమే పివి సునీల్ కుమార్ ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి
- ప్రభావతిని 164 స్టేట్మెంట్ అడుగుతున్నారంటే... గతంలో 161 స్టేట్మెంట్ ఇచ్చే ఉంటుంది
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

ఉండి,మహానాడు: జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ఎన్ని ట్రిక్కులు వేసిన ఆధారాలతో అడ్డంగా దొరికారని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు తెలిపారు. లాకప్ లో నన్ను చంపాలని చూసింది పచ్చి నిజం... చితకొట్టింది పచ్చి నిజం... చూపెట్టింది పచ్చి నిజం... చూసినవాడు పచ్చి నిజమని పేర్కొన్న ఆయన, అన్నీ నిజాలేనని దాన్ని కవర్ చేసుకోవడానికి గతంలో అప్పటి సిఐడి చీఫ్ పీవీ సునీల్ కుమార్ ఇచ్చిన స్టేట్మెంట్ ను, ఇప్పుడు సాక్షి దినపత్రిక వెదవలు రాయడం విడ్డూరంగా ఉందన్నారు.

తప్పుడు వాంగ్మూలం ఇవ్వాల్సిందేనన్న శీర్షికతో సాక్షి దినపత్రిక మెయిన్ ఎడిషన్ మొదటి పేజీలో ప్రచురించిన కథనం ద్వారా జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ అడ్డంగా దొరికిపోయారన్నారు. గుంటూరు ప్రభుత్వ మాజీ సూపరిండెంట్ ప్రభావతిని 164 స్టేట్మెంట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లుగా సాక్షి దినపత్రికలో రాశారని, గతంలో ఆమె 161 స్టేట్మెంట్ ఇచ్చి ఉంటుందని, అందుకోసమే 164 స్టేట్మెంట్ ఇవ్వాలని పోలీసులు అడిగి ఉంటారన్నారు. 161 స్టేట్మెంట్ చాలని నన్ను లాకప్ లో చిత్రహింసలు పెడుతున్నప్పుడు చూపెట్టిన వాడికి, చూసినవాడికి తోలు ఊడిపోతుందని రఘురామ కృష్ణంరాజు హెచ్చరించారు.

## ఒత్తిడే ఉండి ఉంటే... మూడు నెలల క్రితమే పీవీ సునీల్ కుమార్ అరెస్ట్ అయి ఉండేవాడు

ముఖ్య నేత ఒత్తిడి మేరకే తప్పుడు వాంగ్మూలం ఇవ్వాలని పోలీసులు ప్రభావతిని ఒత్తిడి చేస్తున్నారని సాక్షి దినపత్రిక ఒక కట్టు కథనాన్ని రాసిందని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ముఖ్య నేత ఒత్తిడి చేసి ఉండి ఉంటే, మూడు నెలల క్రితమే ఈ కేసు లో ప్రధాన నిందితుడైన పీవీ సునీల్ కుమార్ అరెస్టు అయి ఉండేవాడని తెలిపారు.

ఏది జరిగిన చట్టం ప్రకారం జరగాలి. చట్ట పరిధిలోనే జరగాలని కోరుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కక్షపూరితంగా వ్యవహరించని సంస్కారి అయిన చంద్రబాబు నాయుడు, ఈ కేసులో ఎటువంటి జోక్యం చేసుకోలేదన్నారు. ఆయన ఇన్వాల్వ్ అయి ఉంటే పీవీ సునీల్ కుమార్ అరెస్ట్ అయి ఉండేవాడన్నారు. దాన్ని లీనియస్ గా తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

సుప్రీంకోర్టుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని సాక్షి దినపత్రిక తన కథనంలో రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నా కాలికి అయిన గాయాలను చూసి మిలటరీ ఆసుపత్రి నివేదిక ఆధారంగానే సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడగానే కేసులు పెట్టారన్న సాక్షి కథనంపై కూడా రఘురామ కృష్ణంరాజు ఫైర్ అయ్యారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పీవీ సునీల్ కుమార్ ఉన్నప్పుడు నేను ఫిర్యాదు చేసి ఉంటే ఏమి చేసేవారని... కేసు క్లోజ్ చేసి ఉండేవారని పేర్కొన్నారు. ప్రభావతి సరైన నివేదిక ఇచ్చిందన్న సాక్షి కథనంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని నేను న్యాయ పోరాటం చేశానని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

అయితే ఏడాది తర్వాత సుప్రీం కోర్టు, హైకోర్టుకు వెళ్లమని సూచించిందని గుర్తు చేశారు. హైకోర్టులో ఎప్పటికప్పుడు కేసు వాయిదా వేశారు. సిబిఐ అధికారులు తాము బిజీగా ఉన్నామని చెప్పే వారు. అంతలోని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పడిపోయిన తర్వాత, రాష్ట్రంలో స్వచ్ఛమైన ప్రభుత్వం ఏర్పడి, నిష్పక్షపాతంగా వ్యవహరించే ముఖ్యమంత్రి ఎన్నికైన తర్వాత తాను పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## ఒత్తిడి ఉండి ఉంటే... 30 రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేస్తారు ?

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత నా కస్టోడియల్ టార్చర్ పై నేను ఇచ్చిన ఫిర్యాదు మేరకు 30 రోజుల తర్వాత ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ముఖ్య నేత ఒత్తిడి ఉండి ఉంటే, పోలీసులు 30 రోజుల తర్వాత ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారా? అని ప్రశ్నించారు. ముఖ్య నేత ఒత్తిడి లేదు కాబట్టే నిబంధనల ప్రకారం 30 రోజుల తర్వాత ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు.

మూడు నెలల తర్వాత ఇప్పుడిప్పుడే ఈ కేసు ఒక కొలిక్కి వస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ముంబైలో ఉన్న సినీనటి కాదంబరి జత్వాని ని ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే ఎత్తుకొచ్చారని గుర్తు చేశారు. కాదంబరి జత్వాని అక్కడ ఎవరినోమోసం చేసిందని, ఇక్కడ ఎవరినో మోసం చేసిందని సాక్షి దినపత్రిక ఎలా రాస్తుందని ప్రశ్నించారు.

నేరం రుజువయ్యే వరకు ఆమె నేరస్తురాలు కాదన్న రఘురామ కృష్ణం రాజు, పంజాబ్ లో ఎవడో అమిత్ సింగ్ అనే వ్యక్తి కంప్లైంట్ ఇచ్చాడని రాయడం విడ్డూరంగా ఉందన్నారు. కస్టోడియల్ టార్చర్ కేసులో పీవీ సునీల్ కుమార్ ను ఇప్పటికీ నిందితుడిగా మాత్రమే సంబోధిస్తున్నామని, నేరస్తుడని పేర్కొనడం లేదని గుర్తు చేశారు . ఇక్కడ తాము ఇంత మంచిగా భాషను ప్రయోగిస్తూ ఉంటే, సాక్షి దినపత్రిక అడ్డగోలు రాతలు రాస్తోందని మండిపడ్డారు .

## సునీల్... నీకు ఆ అవకాశం రాదమ్మా

కస్టోడియల్ టార్చర్ కేసులో సాక్షుల వాంగ్మూలం ఆధారంగా ఈనాడు దినపత్రిక రాసిన ప్రత్యేక కథనాన్ని ప్రూవ్ చేయాలని, లేకపోతే 10 ఏళ్ల తర్వాత అయినా కేసు పెడుతానని ఇన్ డైరెక్ట్ గా పీవీ సునీల్ కుమార్ బెదిరించడానికి ప్రస్తావిస్తూ నీకు కేసు వేసే



అవకాశం రాదమ్మా అని రఘురామ కృష్ణంరాజు సెటైర్ వేశారు. కేసు ప్రూవ్ కాకుండా ఉండే అవకాశం లేదు.

ఒకవేళ కేసు ప్రూవ్ కాకపోయినా నీకు కేసు పెట్టి అవకాశమే లేదు. కస్టోడియల్ టార్చర్ కేసులో అన్ని సాక్షాలు పక్కా గా ఉన్నట్టుగా ఈనాడు దినపత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ఈనాడు దినపత్రిక ఒక వార్తా కథనాన్ని ప్రచురించిందంటే, వారు అన్ని నిర్ధారించుకున్న తరువాతే ప్రచురిస్తారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అప్పటి సూపరిండెంట్ ప్రభావతిని పీవీ సునీల్ కుమార్ ఎంతగానో ప్రభావితం చేశాడు.

12 గంటల లోపు నివేదిక సమర్పించాలని కోర్టు ఆదేశించగా, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిద్ధం చేసిన నివేదికను చూసి హడలిపోయిన పీవీ సునీల్ కుమార్, ప్రభావతి పై ఒత్తిడి చేసి నివేదికను తారుమారు చేయించాడు . జగన్మోహన్ రెడ్డి మెడికల్ కౌన్సిల్ లో నియమించిన ఇద్దరు రెడ్ల సహకారంతో, స్థానిక వైకాపా నాయకుల ప్రోద్భలంతో ఒక దొంగ నివేదికను ప్రభావతి చేత తయారు చేయించిన పీవీ సునీల్ కుమార్, కోర్టుకు సమర్పించాడు .

జైలు సూపరిండెంట్ ఇచ్చిన నివేదికలో నాకు పెయిన్ కిల్లర్లను ఇచ్చినట్లు స్పష్టంగా పేర్కొనడం జరిగింది. సాక్షులను పీవీ సునీల్ కుమార్ బెదిరిస్తున్నాడు. ఏ పోలీసు ఎటువంటి స్టేట్మెంట్ ఇవ్వలేదని సునీల్ కుమార్ పేర్కొనడం పరిశీలిస్తే, ఏ పోలీసు స్టేట్మెంట్ ఇవ్వలేదని పీవీ సునీల్ కుమార్‌కు ఎలా తెలుసో చెప్పాలని రఘురామ కృష్ణంరాజు ప్రశ్నించారు.

అంటే పోలీసులతో పీవీ సునీల్ కుమార్ నిరంతరాయంగా సంబంధాలను కొనసాగిస్తున్నట్టుగా స్పష్టమవుతుంది. ఈ కేసులో కీలక నిందితుడైన విజయ్ పాల్ ను పీవీ సునీల్ కుమార్ దాచి పెట్టాడని అందరూ అంటున్నారు. ఎక్కడ దాచి పెట్టాడో, అతడికే తెలియాలి. పోలీసుల్ని బెదిరించడం, పోలీసులు వాంగ్మూలాన్ని ఇవ్వలేదని పేర్కొనడం పరిశీలిస్తే ఈ కేసులో పివి సునీల్ కుమార్ పాత్ర స్పష్టమవుతుందన్నారు.

గూగుల్ టేక్ అవుట్ ఆధారాలు కేవలం 6 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటాయని పీవీ సునీల్ కుమార్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మూడేళ్ల అనంతరం గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా సిబిఐ



అధికారులు నిందితుల ఆనవాళ్లను గుర్తించడం జరిగిందన్నారు. ఏమాత్రం విషయ పరిజ్ఞానం లేని పీవీ సునీల్ కుమార్ ఎలా ఐపీఎస్ పాసయ్యాడో అర్థం కావడం లేదని విస్మయాన్ని వ్యక్తం చేశారు. ఈ లెక్కన వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో లభించిన గూగుల్ టేక్ అవుట్ ఆధారాలు నిజమైనవి కాదని పీవీ సునీల్ కుమార్ ఉద్దేశమా? అని ప్రశ్నించారు.

కస్టోడియల్ టార్చర్ కేసులో A1 నిందితుడిగా ఉన్న పీవీ సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడుతున్న ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే పివి సునీల్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. సాక్షులను బెదిరిస్తూ, ప్రభావితం చేస్తున్న వ్యక్తిని విధుల్లో నుంచి సస్పెండ్ చేసి, అరెస్టు చేసి విచారించాలన్నారు.

## మెజిస్ట్రేట్ రెండవ ఆసుపత్రిలో చూపించమని ఆదేశించలేదా?

కస్టోడియల్ టార్చర్ వల్ల నా కాలికి అయిన గాయాలను చూసి మెజిస్ట్రేట్ రెండవ ఆసుపత్రిలో చూపించమని ఆదేశించలేదా? అంటూ రఘు రామకృష్ణంరాజు ప్రశ్నించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అప్పటి సూపర్డెంట్ ప్రభావతి గైనకాలజిస్టని గుర్తు చేశారు. మగవాడినైనా తనను గైనకాలజిస్ట్ ప్రభావతి ఏలా పరీక్షిస్తుందని ప్రశ్నించారు.

ఆర్థోపెడిషియన్ చేత పరీక్షలు చేయించాల్సి ఉండగా, గైనకాలజిస్ట్ అయినా ప్రభావతి పరీక్షలు చేయడం ఏమిటంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ప్రభావతి ఇచ్చిన నివేదికను పీవీ సునీల్ కుమార్ పూర్తిగా మార్చి వేశారన్నారు. జైల్లో రఘురామకృష్ణం రాజు తనకు తానే హింసించుకొని ఉండవచ్చునని పేర్కొన్న పీవీ సునీల్ కుమార్, మిలటరీ ఆసుపత్రికి వెళ్లే దారిలో గాయపరచుకొని ఉంటారని పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు.

పోలీసు వాహనంలో తనని వెళ్ళమని మెజిస్ట్రేట్ ఆదేశించలేదని, సొంత సెక్యూరిటీతో సొంత వాహనంలోనే వెళ్ళేందుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. తన సొంత వాహనంలో ఏ ఆర్ ఎస్ ఐ ని వెంటబెట్టుకుని మిలటరీ ఆసుపత్రికి పరీక్షల కోసం వెళ్లినట్లుగా గుర్తు చేశారు. పరీక్షల కోసం వెంటనే మిలటరీ ఆసుపత్రికి తరలించాలని కోర్టు ఆదేశించడంతో, దారిలోనే వాహనాన్ని గుద్ది చంపాలని వీరు ముందే వేసుకున్న ఎత్తుగడ పారలేదన్నారు.

## పీవీ సునీల్ కుమార్ క్రిస్టియన్ అనడానికి ఆధారాలున్నాయి

పీవీ సునీల్ కుమార్ క్రిస్టియన్ అనడానికి ఆధారాలు ఉన్నాయని, గతంలో ఈ ఆధారాలన్నింటిని హోం మంత్రిత్వ శాఖకు, డి ఓ టి పి కి తాను అందజేశానని రఘురామకృష్ణం రాజు తెలిపారు. అయినా జగన్మోహన్ రెడ్డి సహకారంతో పీవీ సునీల్ కుమార్ అందరినీ మేనేజ్ చేశాడని అన్నారు. ఉద్యోగం సంపాదించడానికి పీవీ సునీల్ కుమార్ ఎస్సీ ధ్రువీకరణ పత్రాన్ని పొంది ఉండి ఉంటాడని తెలిపారు. క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ ఎస్సీ సర్టిఫికెట్ పొందిన వారి కుల ధ్రువీకరణ పత్రాన్ని గతంలో ఖమ్మంలోనూ, ఇటీవల కర్నూల్ లోనూ రద్దు చేయడం జరిగిందన్నారు.

## సామాన్యుడి గతి ఏమిటి?

చట్టసభల ప్రతినిధికే ఈ పరిస్థితి ఎదురైతే, సామాన్యుడి గతి ఏమిటని రఘురామ కృష్ణంరాజు ప్రశ్నించారు. ఈ తరహా ఘటనలలో న్యాయం జరగకపోతే ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం పోతుందన్నారు. న్యాయవ్యవస్థపై నమ్మకంతోనే తాను ఈ పోరాటం చేస్తున్నట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఈ కేసులో చార్జి షీట్ దాఖలు చేస్తే ఏం జరిగిందో కోర్టు చెప్పాలన్న ఆయన, తన వెంట ఉన్న ఎస్ఐ కి ఏం జరిగిందో తెలుసునన్నారు.

## పవన్ కళ్యాణ్ బాటలోనే జగన్మోహన్ రెడ్డి తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలి

పవన్ కళ్యాణ్ తన కూతుళ్ల తో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకునేటప్పుడు కూతురి తరుపున డిక్లరేషన్ ఇచ్చినట్టుగానే, జగన్మోహన్ రెడ్డి కూడా డిక్లరేషన్ ఇవ్వాలని రఘురామ కృష్ణంరాజు సూచించారు. పవన్ కళ్యాణ్ పెద్దమనిషి తరహాలో తన కూతురు బాప్టిజం తీసుకుందని ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేసే విధంగా డిక్లరేషన్ ఇచ్చారన్నారు.

జగన్మోహన్ రెడ్డి క్రైస్తవుడని అందరికీ తెలుసునని తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారి పై తనకు నమ్మకం ఉందని చాటుకునే అద్భుత అవకాశాన్ని అవగాహన లేమి, అహంకారంతో పోగొట్టుకున్నారన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని ఆచరించే పవన్ కళ్యాణ్ తన కూతురు బాప్టిజం తీసుకుందని, తల్లి మతాన్ని ఆచరిస్తుందని నిజాయితీగా చెప్పారన్నారు. జగన్మోహన్ రెడ్డికి మళ్లీ శ్రీవారి నుంచి పిలుపు వస్తే డిక్లరేషన్ ఇచ్చి భగవంతుని దర్శించుకోవాలని సూచించారు.

## మహెూన్నత వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడు సొంతం

ఏ అవకాశం వచ్చిన రాజకీయాల కోసం ఎటువంటి అడ్వాంటేజ్ తీసుకోని మహెూన్నత వ్యక్తిత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంతమని రఘురామకృష్ణం రాజు తెలిపారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయవొద్దని న్యాయస్థానాలు చెబుతాయని పేర్కొన్నారు. అదే విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు కూడా చెప్పారన్నారు.



తిరుమల లడ్డు వ్యవహారంలో సుప్రీం కోర్టులో వాదనలను జరిగిన తీరు చూసి ఇల్లు అలకగానే పండుగ జరిగిందన్నట్టుగా వైకాపా సోషల్ మీడియాలో తీవ్ర వ్యాఖ్యలను చేస్తోందని మండి పడ్డారు. రేపు మధ్యాహ్నం సుప్రీంకోర్టు మరోసారి సమా వేశం కానుందని తెలిపారు. లడ్డు కల్తీ వ్యవహారం పై సిట్ విచారణ చేస్తోందన్న ఆయన, లడ్డూలో నాణ్యత తగ్గిన మాట అందరికీ తెలిసిందేనన్నారు.

లడ్డు ప్రసాదాన్ని చూసి గత కొంతకాలంగా భక్తులు నిరాశకు గురవుతున్నారని తెలిపారు. సత్యాన్వేషణలో భాగంగా తెలిసిన విషయాన్ని చెప్పకపోతే దోషమని, భక్తుల మనోభావాలు దెబ్బతిన కుండా, గతంలో తప్పులు జరిగాయని ఇప్పుడు అంతా సజావుగానే ఉందని, ప్రాయశ్చిత్తంగా సంప్రోక్షణ చేసినట్లుగా వెల్లడించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు అవగాహన లేకుండా మాట్లాడే వ్యక్తి కాదని, ఆయన ప్రతిదీ ఆచితూచి మాట్లాడుతారని చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
11
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024 ||

## తారక్ బాలీవుడ్ డెబ్యూ



టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ మూవీ లవర్స్.. ఎంతగానో ఎదురుచూస్తున్న మూవీస్ లో వార్–2 ఒకటి. మ్యాన్ ఆఫ్ ది మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ సినిమాలో లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బీ టౌన్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ.. గ్రాండ్ గా తెరకెక్కిస్తున్న వార్–2తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న తారక్.. ఇప్పటికే పలు షూటింగ్ షెడ్యూల్స్ లో పాల్గొన్న సంగతి తెలిసిందే. మూవీలో నెగిటివ్ షేడ్స్ తో సాగే స్పై రోల్ లో తారక్ కనిపించనున్నారని తెలుస్తుండగా.. దీనిపై త్వరలో క్లారిటీ రానుంది. అయితే మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్ తో సినిమాపై మంచి క్యూరియాసిటీ క్రియేట్ అయింది. యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పైలోని ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 తర్వాత ఆరో సినిమాగా వార్–2 రావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. వచ్చే ఏడాది ఆగస్టు 15వ తేదీన సినిమాను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. అయితే రీసెంట్ గా మొదలైన కొత్త షెడ్యూల్ లో హృతిక్, కియారాపై రొమాంటిక్ సాంగ్ ను బ్యూటిఫుల్ లొకేషన్స్ లో మేకర్స్ షూట్ చేసినట్లు తెలిసింది. ఇప్పుడు ఓ రొమాంటిక్ సీన్ కోసం ఇద్దరూ రెడీ అవుతున్నట్లు వీడియో వైరల్ కావడంతో.. సోషల్ మీడియాలో సినిమాపై జోరుగా చర్చ సాగుతోంది. వీడియోలో పలు సూచనలిస్తున్నట్లు అయాన్ ముఖర్జీ కనిపించగా.. మూవీ యాక్షన్ ప్యాక్డ్ గా కాకుండా రొమాంటిక్ కామెడీ జోనర్ లో మూవీ తెరకెక్కిస్తున్నారేమోనని అనుమానపడుతున్నారు. స్పెయిన్ బ్యాక్ డ్రాప్ లో ఒక సాంగ్ ఉంటుందని క్లారిటీ ఇస్తున్నాయి. అంతే కానీ.. యాక్షన్ జోనర్ నుంచి సినిమా కాన్సెప్ట్ బయటకు రాలేదని స్పష్టం చేస్తున్నాయి.



## ‘సత్యం సుందరం’పై ఆడియన్స్ చూపిస్తున్న లవ్ న్యూ ఎక్స్ పీరియన్స్ : హీరో కార్తి

హీరో కార్తీ, అరవింద్ స్వామి లేటెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ‘సత్యం సుందరం’. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో, 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేశారు. సెప్టెంబర్ 28న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రసంశలు అందుకోని యునిమాస్ బ్లాక్ బస్టర్ విజయంతో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా టీం సక్సెస్ మీట్ ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ.. ఇది సక్సెస్ మీట్ లా లేదు ఫ్యామిలీ ఫంక్షన్ లా వుంది. మీరంతా ఎంతో ప్రేమతో అప్రిషియేట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మంచి సినిమాలు చేసినప్పుడు అప్రిషియేట్ చేస్తారు. కానీ ‘సత్యం సుందరం’కు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ కొత్త అనుభూతిని ఇచ్చింది. ఇంత ప్రేమని ఇస్తున్న అందరికీ థాంక్ యూ. మీరు చూపించిన లవ్ కి చాలా ఎమోషనల్ అయ్యాను. ముందుగా కే విశ్వనాథ్, బాలచందర్, కమల్ హాసన్, దాసరి లాంటి గొప్పవారికి థాంక్స్ చెప్పాలి. ఇలాంటి సినిమా మనికి చిన్నప్పుడే చూపించారు. ఈ కైండ్ అఫ్ సినిమాని మనలోపల పెట్టారు. అందుకే సినిమాని యాక్సప్ట్ చేయడం జరిగింది. కొత్త సినిమాలు చేస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకాని ఈ సినిమా మరోసారి రుజువుచేసింది. ఇలాంటి స్క్రిప్ట్ రాయాలంటే లోపల అంత ప్రేమ వుండాలి. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ గారికి థాంక్ యూ. 96లో ఎలా ప్రేమించాలో చెప్పారు. ఇందులో అన్ కండీషనల్ లవ్ అంటే చూపించారు. అన్నయ్య ఈ కథ విన్న వెంటనే నువ్వు చేయాలని చెప్పారు. ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులు థాంక్ యూ’ అన్నారు.



## ‘శ్వాగ్’ మంచి సక్సెస్ ఇస్తుంది: టీజీ విశ్వప్రసాద్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ ‘శ్వాగ్’. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా నిర్వహించారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ప్రతి సినిమాకి ఒక కమర్షియల్ మీటర్, స్పాన్ వుంటుంది. ఒకొక్కసారి కంటెంట్ వున్నప్పుడు, మార్కెట్‌కి మించిన స్పాన్ వున్నప్పుడు చేసే సినిమాలు కొన్ని వుంటాయి. అలా చేసిన వాటిలో మాకు గూఢచారి, ఓ బేబీ, కార్తికేయ2 చాలా పెద్ద సక్సెస్ ఇచ్చాయి. శ్వాగ్ కూడా లాంటి కేటగిరీలోకే వస్తుంది. అలాంటి సక్సెస్ వస్తుంది. ఈ మూవీలో శ్రీవిష్ణుని కమల్ హాసన్ తో పోల్చడం అనేది ధైర్యంగా చెప్పొచ్చని భావిస్తున్నాను. ఇందులో శ్రీవిష్ణు చేసిన క్యారెక్టర్స్ దేనికవి యూనిక్ గా వుంటాయి. ప్రతి పాత్రకు క్లియర్ డిఫరెన్స్ కనిపిస్తుంది. హసిత్ అద్భుతంగా తీశాడు. వివేక్ సాగర్ మ్యూజిక్ కూడా చాలా బాగా కుదిరింది. అక్టోబర్ 4న అందరూ థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను’అన్నారు.




## “ఫణి” టైటిల్ లాంచ్

టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమాకు ఫణి అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు & ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్ లో నటిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. తాజాగా ఫణి సినిమా టైటిల్,ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం అమెరికాలోని డల్లాస్ లో జరిగింది. ఫణి సినిమా టైటిల్ ను డాక్టర్ తోటకూర ప్రసాద్ లాంచ్ చేయగా,ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర బ్యానర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుగొండ అతిథులుగా పాల్గొని ఫణి సినిమా టీమ్ కు తమ బెస్ట్ విషెస్ అందించారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ – ఫణి మూవీ కథ విన్న వెంటనే ఈ మూవీ చేస్తానని చెప్పాను. కథ నన్ను అంతగా ఇంప్రెస్ చేసింది. నా కెరీర్ లో చేస్తున్న ఛాలెంజింగ్ క్యారెక్టర్ ఇదేనని చెప్పగలను. దర్శకుడు డాక్టర్ వీఎన్ ఆదిత్య గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఆయనకు ఫిలింమేకింగ్ మీద ఉన్న డెడికేషన్ కు హ్యాట్సాఫ్. అలాగే ఆయన చాలా నాలెడ్జ్ పర్సన్. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఓ.ఎం.జీ సంస్థ తమ తొలి చిత్రానికి నన్ను సెలెక్ట్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. త్వరలోనే మీ ముందుకు ఓ మంచి థ్రిల్లర్ మూవీతో రాబోతున్నాం. అన్నారు.

## ‘మిస్టర్ సెలెబ్రిటీ’ ట్రైలర్ లాంఛ్



మిస్టర్ సెలెబ్రిటీ’ అనే చిత్రంతో పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు పరుచూరి సుదర్శన్ హీరోగా పరిచయం కాబోతున్నారు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్. పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను రానా దగ్గుబాటి విడుదల చేశారు. ట్రైలర్ విడుదల చేసిన రానా చిత్ర యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. ఇక ఈ మూవీ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ జానర్లో రాబోతోంది అని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది.

## “మహీష” టీజర్ సక్సెస్ మీట్

ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి, మౌనిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా “మహీష”. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. మహీష సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ – మహీష సినిమాను మా టీమ్ అంతా ఎంతో కష్టపడి రూపొందించాం. సెన్సార్ యూఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మంచి సినిమా చేశారంటూ సెన్సార్ వాళ్లు అభినందించారు. చిన్న సినిమాలు ఆడియెన్స్ కు రీచ్ అయ్యేలా చేయడం కష్టం. మీ మీడియా సపోర్ట్ ఉంటేనే అది సాధ్యం. రీసెంట్ గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్‌కు దాదాపు రెండు లక్షల వ్యూస్ వచ్చాయి. ఇవి జెన్యూన్ వ్యూస్. ఇది పెద్ద నెంబర్ కాకపోవచ్చు కానీ మా మహీష సినిమా టీజర్ ప్రేక్షకులకు నచ్చిందని చెప్పేందుకు ఈ వ్యూస్ నిదర్శనం. మా సినిమాలో విలన్ గా చేసిన విజయ్ రాజ్ కి మంచి పేరొస్తుంది.



మూవీ కంప్లీట్ చేసి రిలీజ్ కు రెడీగా ఉన్నాం. త్వరలోనే మూవీని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తాం. మహీష సినిమాలో మంచి మేసేజ్ తో పాటు ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. ప్రేక్షకులు మా మహీష మూవీని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.

## “కలి” కి హైలైట్ అవుతుంది - కె. రాఘవేంద్ర రెడ్డి

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా “కలి”. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో “రుద్ర క్రియేషన్స్” సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు చిత్ర సమర్పకులు కె రాఘవేంద్ర రెడ్డి.

– తెలుగు చిత్ర పరిశ్రమలో పాత్రికేయుడిగా, పీఆర్‌ఓ గా, మూవీ రైట్స్ కన్సల్టెంట్ గా, రచయితగా పాతికేళ్లుగా జర్నీ చేస్తున్నాను. ఈ క్రమంలో నా మనసుకు నచ్చిన కథల విన్నప్పుడు వాటికి చిత్ర సమర్పకుడిగా పనిచేశాను. గతంలో అలాంటి సిత్రాలు అనే సినిమాకు ప్రెజెంటర్ గా వ్యవహరించాను. “కలి” సినిమా కథ విన్నప్పుడు బాగా ఇంప్రెస్ అయ్యి ఈ మూవీకి కూడా వర్క్ చేయడం జరిగింది.

– కరోనా పాండమిక్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడే వారి సంఖ్య పెరిగింది. మన దేశంలో కూడా ఇది ఎక్కువగానే ఉంది. ఆత్మహత్య ప్రయత్నం చేసినప్పుడు ఎవరైనా అడ్డుకుని, వారికి ఆ ఆలోచనను దూరం చేస్తే బాగుంటుంది. ఆత్మహత్య చేసుకోవాలని అనుకునేవారికి మరోసారి అలాంటి ఆలోచనలు రావు. దర్శకుడు శివ శేషు ఈ పాయింట్ తో “కలి” సినిమా కథ రాసుకున్నాడు. కథ విన్నప్పుడు నాకు కొత్తగా అనిపించింది. ఇలాంటి నేపథ్యంతో సినిమా ఎవరూ చేయలేదనిపించింది. నేపథ్యం కొత్తగా ఉంది. “కలి” లాంటి సినిమా చేస్తే మనకూ పేరొస్తుందని అనిపించింది ఈ సినిమాకు ప్రెజెంటర్ గా వ్యవహరించాను. థియేటర్స్, మల్టీప్లెక్స్ లతో పాటు ఓటీటీలోనూ ఆదరణ పొందేలా మా సినిమా ఉంటుంది.

– “కలి” సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక చాలా మంది దగ్గర నుంచి ప్రశంసలు వచ్చాయి. “కలి” సినిమా టీజర్ ను కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ రిలీజ్ చేశారు. ప్రభాస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఒక్కసారిగా మా సినిమా అందరికీ రీచ్ అయ్యింది. ట్రైలర్ దర్శకుడు ప్రశాంత్ వర్మ రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఓటీటీ సహా బిజినెస్ ఎంక్వయిరీస్ జరిగాయి. ఆ వివరాలు మూవీ రిలీజ్ తర్వాత చెబుతాం. ప్రిన్స్, నరేష్ అగస్త్య ప్రతిభ గల నటులు. ఇప్పటికే పలు చిత్రాలతో వారు ప్రూవ్ చేసుకున్నారు. “కలి” సినిమాలో వారి పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. నువ్వా నేనా అన్నట్లు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించారు.

– శివరామ్ అనే గుడ్ పర్సన్ తన జీవితంలో ఎదురైన కొన్ని ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ టైమ్ లో ఒక అపరిచిత వ్యక్తి వచ్చి అతని ఇంటి తలుపు తడతాడు. ఆ అపరిచిత వ్యక్తి ఇంట్లోకి వచ్చాక శివరామ్ జీవితం ఎలా మారింది అనేది “కలి” సినిమా కథ. ఈ పాయింట్ ను ఎలాంటి సందేశాలు, ఉపోద్ఘాతాలు లేకుండా క్రిస్ప్ గా తెరకెక్కించాం. మా మూవీలో వీఎఫ్ఎక్స్ మంచి క్వాలిటీతో ఉంటాయి. వీఎఫ్ఎక్స్ విషయంలో రాజీపడకుండా చేశాం. అలాగే సినిమా కోసం ఒక సెట్ వేసి అక్కడ షూటింగ్ చేశాం. సినిమాకు అవసరం మేరకు ఖర్చు చేశాం. ఎక్కడా వృథా చేయలేదు. బల్లి పాత్రకు ప్రియదర్శి, గోడ గడియారంకు అయ్యప్ప పి శర్మ డబ్బింగ్ చెప్పారు. మీరు సినిమా చూస్తున్నప్పుడు వాళ్లు నటించిన ఫీల్ కలుగుతుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 03, అక్టోబర్ 2024